Regd No. N. 45 / M 3913

వెల ఒక అణా

102855

ఇటాలీయ సేనల పలాయనములు

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

[illegible] గారికి పక్కీర్ సం ఘము వారి తంతి

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కను శా. శ. ౧౮౬౨ విక్రమసం॥మార్గశిర శు॥ ౧౦ (౯-౧౨-౧౯౪౦ ఫ.) సోమవారము సంచిక-౯౦

థాయిలాండు విజృంభణము

థాయిలాండు ఇండోచైనాల పోరాటములు

రెండు దేశాలమధ్య బంధుల విచ్ఛేదము

[illegible]

ఆఫ్రికాలో ఇటలీ, బ్రిటనుల యుద్ధము

[illegible]

బ్రిటను [illegible]

[illegible]

బ్రిటనుపై జర్మను విమానాల దాడులు

[illegible]

జర్మనీపై బ్రిటిషు విమానాల దాడులు

[illegible]

హత్యలు

[illegible]

ఆర్జిరో కాస్ట్రోలో గ్రీకుల ప్రవేశము

ఇటాలీ సేనల పలాయనములు

[illegible]

గ్రీకుల విజయాలు

[illegible]

[illegible] మహారాజా గారు

[illegible]

బ్రిటిష్‌సామ్రాజ్యం

దానివిస్తీర్ణం-జనసంఖ్య

"మాసామ్రాజ్యములో సూర్యుడస్తమించడు" అనిఇంగ్లీషువారు సగర్వంగా చెప్పుకొంటారు అది నిజమే, మనదేశములో రాత్రిఅయితే ఆ సరికోలోపగలౌతుంది ఇంగ్లీషువారికిపంచఖండాలలోను రాజ్యాలు ఉండటంబట్టి వారిసామ్రాజ్యముమీద సూర్యుడెక్కడనో ఒకప్రక్కన ౨౪ గంటలునూ వెలుగతూఉంటాడు అయితేయీసామ్రాజ్యం ఎంతవిస్తీర్ణంకలది, ఎక్కడెక్కడ ఎంతెంతఉన్నది, ఈవిషయం చాలామందికి తెలియదు, ఇటీవల "బ్రిటిషు కామను వెల్తు" అనుగ్రంథాన్ని ఏ. బీ. కీత్ అనేఆయన వ్రాసినాడు దానిలోనుండి ఈక్రిందివివరాలను తెలుపుచున్నాము

బ్రిటిషుఅన్నా ఇంగ్లీషుఅన్నా ఆంగ్లేయలేక ఆంగ్లముఅన్నా ఒకటేఅని పాఠకులకంతా తెలుసుననుకొంటాము, ఈ బ్రిటిషువారి సామ్రాజ్యవిస్తీర్ణం మొత్తముపై ౧ కోటి ౩౨ లక్షల ౩౧ వేల ౪౭౮ చదరపుమైళ్లు అందలిజనసంఖ్య ౫౦ కోట్ల ౨౯ లక్షల ౮౯ వేల ౫౫౯ మంది. మొత్తము ప్రపంచంలోని జనసంఖ్య ఇంచుమించు ౨౦౦ కోట్లు బ్రిటిషుసామ్రాజ్యములో ప్రపంచంలోని ౪ వ వంతుజనము నివసించుచూ ఉన్నది ఈ ౫౦కోట్లమందిలో జాతినిబట్టి ఈవిధముగా విభజనఅవుతుంది.

- ౭ కోట్లు యూరోపుజాతి
- ౩౬ ,, హిందూస్థానీలు, సింహళులు, బర్మావారు.
- ౪ ,, ఆఫ్రికావారు
- ౬౦ లక్షలు అరబ్బులు
- ౨౦ ,, మలయాలు
- ౧౦ ,, చీనావారు

ఖండాలనుబట్టి విభజించితే యీప్రకారముగా బ్రిటిషువారి రాజ్యభాగాలున్నవి.

ఖండం	వైశాల్యం చ॥మైళ్లు	జనం
యూరపులో	౧౨౧౫౮౬	౫౦౬౨౪౮౯౮
ఏషియా	౨౦౫౮౦౪౯	౩౬౨౮౩౧౮౪౬౫
ఆఫ్రికా	౩౪౮౫౨౪౩	౬౦౩౫౧౧౨౮
అమెరికా	౩౯౪౪౫౪౨	౧౩౬౯౫౯౪౦
ఆస్ట్రేలియా	౩౨౯౨౩౪౮	౯ ౫ ౨౮

పై ఖండాలలోని రాజ్యాలవివరాలు పూర్తిగా ఈవిధంగాఉన్నవి

యూరోపుఖండములోనిరాజ్యాలు		
దేశముపేరు	వైశాల్యం చ॥మైళ్లు	జనసంఖ్య
ఇంగ్లాండు (వేల్సుతో	౫౮౩౪౩	౪ కోట్ల ౧౦లక్షల ౩౧౦౦౦
స్కాట్లండు	౩౦౪౧౦	౪౯ ,, ౨౯౫౦౦
ఉత్తరఐర్లండు	౫౪౪౯	౧౨ , ౭౯౨౫౫
మ్యాన్ దీవి	౨౨౭	౪౯౩౦౮
జర్సీ	౪౫	౫౦౪౬౨
గ్వర్న్ సీ	౩౦	౪౨౪౩
ఐర్	౨౬౫౯౯	౨౯ లక్షల ౬౫౮౫౪
జిబ్రాల్టర్	౨	౧౯౨౭౮
మాల్టా	౧౨౧	౨ లక్షల ౬౦౦౦౦
ఏషియాఖండములోనిరాజ్యాలు		
సైప్రస్	౩౫౭౨	౩ ,, ౬౫౩౭౨
పాలెస్టీన్	౧౦౪౦౦	౧౪ ,, ౨౦౦౦
కోర్డన్	౩౪౫౫౦	౩
ఏడెన్	౮౦	౫౦౮౯
సిలోన్	౪౨౦౦౦	౬ ,,
మాల్దీవులు	౨౫౩ ౨	౫౭ ,, ౮౦౦౦౦
ఇండియా		
బ్రిటిషు	౮౬౨౫౯౯	౨౫ కోట్ల ౬౮ లక్షల ౮౩౦౯
దేశసంస్థానం	౭౧౨౫౦౮	౮ ,, ౧౩ ,, ౧౦౮౪౫
బర్మా	౨౩౩౪౯౨	౧ , ౪౬ ,, ౬౩౧౪౬
స్ట్రెయిట్సు సెటిల్ మెంట్లు	౧౩౫౬	౧౩ ,, ౯౦౯౬౯
మలయా	౨౭౫౪౦	౨౦ ౮౯౮౭౯
బ్రూనై	౨౨౨౬	౩౩౬౪౨
జహూర్	౭౫౦౦	౬ ,, ౧౩౫౧౦
కేడా	౩౬౬౦	౪ ,, ౭౪౭౭౫
పర్లిస్	౩౧౬	౫౭౨౦౩
కెలంటన్	౫౭౫౦	౪ ౩౭౮
ట్రెంగాను	౫౦౭౧	౧ ,, ౯౦౪౫౯
సారవాల్	౫౦౦౦౦	౪ ,, ౭౫౦౦౦
ఉత్తరబోర్నియో	౨౯౭౪౭	౨ , ౭౪౮౧౩
హాంకాంగు	౩౯౧	౧౦ ,, ౨౮౬౧౯
ఆఫ్రికాఖండములోనిరాజ్యాలు		
గాంబియా	౪౦౬౮	౧ ,, ౯౯౫౨౦
గోల్డుకోస్టు	౭౯౩౯౭౭	౧౮ ,, ౬౦౮౪౫
అషాంటీ	౨౪౩౨౯	౬ ,, ౮౫౫౦౬
(ఉత్తరభాగం)	౩౦౭౯౬	౬ ,, ౮౫౫౧౬
టోగోలాండు	౧౩౦౪౧	౩ ,, ౫౯౮౫౪
నైజీరియా	౩౭౨౫౯౨	౨౦ ,,
క్యామరూను	౩౪౦౮౧	౮ ,, ౧౭౬౧౨
సీరాలియోను	౨౭౯౨౫	౧౭ ,, ౩౬౮౨౨
దక్షిణ ఆఫ్రికా	౨౭౨౧౫౯	౩౫ ,, ౨౯౦౦౦
నేటాల్	౩౫౧౮౪	౧౯ , ౪౬౪౬౮
ట్రాన్సువాల్	౧౧౦౪౫౦	౩౨ , ౪౧౪౨౦
ఆరెంజ్‌ఫ్రీస్టేట్	౪౯౬౪౭	౭ ,, ౭౨౬౦
సౌత్ వెస్టుఆఫ్రికా	౩౧౭౭౨౫	౭ ,, ౫౭౭౮౭
బసుటోలాండు	౧౧౭౧౬	౫ , ౬౨౮౧౧
బెచువానాలాండు	౨౭౫౦౦౦	౨ ,, ౬౫౭౫౬
స్వాజిలాండు	౬౭౦౪	౧ ,, ౫౬౭౧౫
దక్షిణరొడీషియా	౧౫౦౩౪౪	౧౩ ,, ౭౫౫౪౦
ఉత్తర	౨౯౦౩౨౩	౧౩ ,, ౬౪౦౦౦
న్యాసాలాండు	౪౭౯౪౯	౧౬ ,, ౩౯౭౨౯
టాంగనికా	౩౬౦౦౦౦	౫౧ ,, ౪౯౪౯౬
కెన్యా	౨౨౪౯౬౦	౩౩ ,, ౩౧౦౯౨
ఉగాండా	౯౩౯౮౧	౩౭ ,, ౧౧౪౯౪
జాంజిబార్	౧౦౨౦	౨ ,, ౩౫౪౨౮
సోమాలీలాండు	౬౮౦౦౦	౩ ,, ౪౪౩౦౦
సూడాన్	౯౬౭౫౦౦	౫౯ ,,
మారిషస్	౭౨౦	౩ ,, ౯౯౮౭౮
సెకెల్లీస్	౧౫౬	౨౯౮౦౩
హెలీనాదీవి	౪౭	౩౯౯౮
ఆసెన్షన్	౩౮	౧౯౫
అమెరికాఖండములోని రాజ్యాలు		
న్యూఫౌండ్లెండు	౪౨౭౫౦	౨ ,, ౮౯౪౭౨
లాబ్రడార్	౧౨౦౦౦౦	౪౭౧౬
కనడా (ఇందు ౧౧ సూబాలు కలవు)	౩౭ లక్షలు	౧ కోటి ౧౦ ,,
బెర్ముడా	౧౯	౩౦౯౪౯
బహామాదీవులు	౪౪౦౩	౬౬౯౦౮
బార్బడోస్	౧౬౬	౧ , ౯౦౯౩౦
జమైకా	౪౪౫౦	౧౧ ,, ౫౨౫౬౮
కేమెన్ దీవులు	౧౦౦	౬౮౦౦
లీవార్డుదీవులు	౭౧౫	౧ ,,
ట్రినిడాడు, టొబాగో	౧౯౭౮	౪ ,, ౫౬౦౦౬
విండ్వర్డుదీవులు	౮౦౦	౨ ,, ౫౦౦౦౦
హాండురాస్	౮౫౯౮	౫౬౮౯౮
గయానా	౮౯౮౪౦	౩ ,, ౩౭౦౩౯
ఫాక్లండుదీవులు	౬౦౬౮	౩౧౮౦
ఆస్ట్రేలియాఖండములోనివి		
ఆస్ట్రేలియా, (౧౧ సూబాలుకలవు)	ఇంచుమించు ౩౦ లక్షలు	౬౫ లక్ష
న్యూజీలెండు	౧౦౩౪౧౫	౧౬ ,, ౪౮౨౦
ఫిజీ దీవులు	౧౯౯	౧౬౩౫౪
సాలమన్ దీవులు	౧౫౦౦౦	౯౪౦౬౬
జిల్బర్టు ఎల్లిస్ దీవులు	౧౮౦	౩౪౭౮౭
టోంగా	౨౫	౩౨౮౬౧
న్యూహెబ్రిడీస్	౫౭౦౦	౪౦౦౦౦
నౌరూ	౮	౩౦౯౭

సిరిసిల్ల

మిడ్తలచే రబ్బీపంటలనష్టము

(స్వవి.) ౨౨-౧౧-౪౦ శ

వారము పదిరోజులనుంచి మిడ్తలుపడుటచే అనుపవెలు, కంకిచేలు మిరపతోటలు, నష్టమునకు గురియైనవి మిడతలచే ప్రజానష్టము, అలస్యముగ సేద్యముచేసినందున మాగాణి కీటకము నకు పాలుకాకుండ నీకరైతులకు ఈసంవత్సరం బ్రతుకు తెరువులేదు.

రైతులకలవరము

గతవత్సర బకాయిదవసూలని తెలిసనరైతులకు లవరపడుచున్నారు ముందు మాఫీఅని తకావిక నూచేయుదమని ప్రభుత్వమువారు తెలిపినరైతులు మరీవిచారపడుచున్నారు, ఈసంవత్సరము అన్నిపంటలు నష్టమైనవిగదా? ఈ వత్సరసకము శిస్తుగూడచెల్లించు శక్తిలేకయున్నారు, బకాయిండ, తకావీలు ఒకేసారిఎట్లుచెల్లించగలరు! దయామయులగు ప్రభుత్వమువారు మాఫీద్వారా రైతులకష్టములు బాపి రక్షింతురుగాక.

వేములవాడలో ఘోరమైనహత్య

సిరిసిల్లతాలుకలో దినదినముహత్యలు విపరీతముగజరుగుచున్నవి ౧౧-౨-౫౦ తేదినాడు రాత్రికి పండిరత్నయ్య అపుసులాయనను. పోలీసు వెంకటనర్సు, రామయ్య,నల్లయ్య నడిరాత్రి వలో వారియింటియుండటనే చంపివేసినారు, తాలరాజుపల్లి, సిరిసిల్లహాల్కాల అమీను గార్లువచ్చి పంచునామచేసి చాలాన్ చేసినారు.

ఆర్యసమాజ ప్రచారము

ఇచ్చటికి శ్రీసత్యదేవుఆర్యసమాజ ప్రచారకులవచ్చి వారమురోజులు వ్యాఖ్యానంచెప్పిరి. శిరిసిల్ల గ్రామప్రముఖులు ఉత్సాహముతో సభలో స్నానిరి ఒక నాడుబడిపిల్లలు తమమతవిషయములను వినుటకువచ్చిరి తెల్లవారి ప్రధానోపాధ్యాయులుగారు పిల్లవాండ్లనుశిక్షించి తిరిగివెళ్ళిన ఎనలపేరుకొట్టివేయుదుమని బెదరించిరట తదుపరి పిల్లలెవరైనవచ్చినారోయని, పంతుళ్లనుబంపి నిగరానీచేయించిరి, మతవిషయములు తెలుసుకొనుట నేరమేమో తెలియకున్నది.

శిష్టాసూర్యనారాయణశాస్త్రిగారు, గీతారహస్యమును మృదుమధురభాషలో గంభీరముగా నుడివిరి ఈసందర్భములోనే బాల్యవివాహనష్టములు స్వానుభవముతో బోధించిరి యువకులందరు ఉత్సాహముతోవిని బాల్యవివాహ నిషేధశాసనము తక్షణమే అమలులోనికిరావలెనని ప్రసంగించుకొనిరి సాధ్యమైనంతవరకు సనాతనులమని చెప్పుకొను నడుమంత్రులకు బుద్ధిచెప్పుటకు సిద్ధపడిరి

అప్పుడే పన్నువసూలు

సిరిసిల్లతాలుక సరిహద్దు గ్రామమగు అన్నారు వేగంపేట జాగీర్లలో పునాసకిస్తు డైనెలలోనే వసూలుచేయుచున్నారు ఖాల్సలో ౧౫ యిస్పందారునుంచి వసూళ్లుమొదలుగదా? ఖిస్తులో పల ఈవత్సరముతప్పక మాఫీ దొరుకగలదని రైతులాశించియుండగా న్యాయశాస్త్రము నసర్వ ఆదేశముగ సర్కారునియమించిన తేదీలలోపల పన్నులవసూలుచేయుట ? మనించదగినవిషయము దయామయులగు ప్రభుత్వమువారు, ఖాల్సలో కంటె ఎన్నముందు వసూలుచేసిన జాగీరుజప్తుల గుసరించిరి ఈవిషయము దీదఆజ్ఞాపకులకు తెలియదు తెలిపినాబుర కెక్కదు ఇట్టి చర్యలు ఇకముందు జరుగకుండునటుల ప్రభుత్వమువారే శ్రద్ధతీసుకొన్న బాగుండును, లేకున్న దీద్దరైతులకు అతి నష్టముకలుగుచున్నది. ధాన్యము ఇంటిలోనికి రాకముందే కల్లలోలేకముందే పన్నువసూలుచేయుట అక్రమము సర్కారువారు యోచించి పంటపండిన రెండుమాసములకు రైతుకర్యసౌకర్యములుమాచుకొని ధాన్యము విక్రయించినతదుపరి శిస్తునిర్ణయించిరి జాగీరుదార్లు అన్నిటిలో నిరంకుశత్వముచేయుటకా దయామయులగు ప్రభుత్వమువారు గ్రహించెదరుగాక

శ్రీసీతారామాంజనేయ భక్తసమాజం పునరుద్ధరణ

(ప్ర. వి.)

మహబూబునగరం, నైజాము

పై పేరుతో తూర్పున మాను గలిపములోనున్న ఆంజనేయఆలయములో పది సంవత్సరముల క్రిందట ఒకసమాజం స్థాపింపబడెను. అట్లు స్థాపింపబడి ప్రతిసంవత్సరం వినాయకచవుతివుత్సవం ప్రతిగురువారంభజన, ప్రతిశుక్రవారం ఉపన్యాస సభలుజరుగుచు అరుసంవత్సరములుబాగా నడిచెను. సభ్యులవిషాదఘట్టములచే కొన్ని సంవత్సరములుతిరిగి జీర్ణించియుండెను. దైవకృపచే మరల ఈ సంవత్సరం కార్తీక శుద్ధపౌర్ణమిశుక్రవారం నాడు ఎం. నారాజిరావుగారిఅధ్యక్షతన పునఃస్థాపింపబడి యథావిధిగా భజనలు ఉపన్యాసాదికములుజరుగునట్లుల ఆస్థికులవారు ఈక్రిందివారిని కార్యనిర్వాహకులుగాఎన్నుకొనిరి —

సంఘాధ్యక్షుడు — కె. రంగయ్యగారు, కార్యదర్శి — ఎల్. వెంకటరావుగారు, సహాయకార్యదర్శి — ఆర్. హనుమంతరావుగారు. మొత్తం సంఘసభ్యులు ౨౫మంది ఇందులో ౧౦సంవత్సరములుగల బాలురమంచి ౨౫ సంవత్సరముల ప్రాయముగల యువకులుగలరు

ఈసంఘఆశయములు ఏమన భాషాభివృద్ధి, ఖద్దరుధారణము, ఆహింసాపరమోధర్మమున్న, కళ్లీకలను ప్రతిశుక్రవారము బాలురకు ఉపన్యసించుదురు. ఇవియే వీరిఆశయములు. మొన్నటి శుక్రవారం సత్యనారాయణరావుగారిఅధ్యక్షతన జయప్రదముగా సభజరిగెను.

కొత్తగూడెం ఆర్యసమాజ స్థాపన

(ఒక విలేఖరి)

హైదరాబాదు [దక్కను] వై.—ఇక్కడ కొత్తగూడెంలో [ఏజిల్లాలో ఏతాలూకలోనిది తెలుపలేదు] ఆర్యసమాజముపునస్థాపనచేయబడి రెండురోజులువైదికధర్మములనుగురించి ఉపన్యసించినారు. కేశవ ఆర్యజి మరియు పండిత నారాయణగారిఉపన్యాసములుకూడజరిగినవి, జనులు ఎక్కువఉత్సాహముతో యీసభలో పాల్గొన్నారు.

ఈసభలోకార్యకర్తలఎన్నికలు యీక్రిందిరీతిగాజరుపబడినవి—

ప్రధాని	రాంబరాముజి,
ఉపప్రధాని	నారాయణరావు,
మంత్రి	హనుమాన్ సింగు,
ఉపమంత్రి	నారాయణరెడ్డి.
కోశాధ్యక్షుడు	మోతీలాల్,
అంతరంగ సభాసకులు	అంజయ్య,
,,	సత్యనారాయణ

విజాపూరులో ఐక్యత

ఔరంగాబాదుజిల్లాలోని విజాపూరులో ఇటీవల హిందూముసల్మానులకలహము జరిగియుండెను తత్ఫలితంగా దుండగులు, అల్లరిచేసినవారినిపోలీసువారు చాలాగా చేసియుండిరి. ఇప్పుడు ఔరంగాబాదుతాలూక్దారు ఎక్కువశ్రద్ధచేసి ఉభయులకుబోధలుచేసి సమాధానము కుదిర్చి కేసులన్ని ఉపసంహరింపజేసినారు. హిందూముసల్మానువర్గాలవారు రాజీనామపై సంతకాలుచేసినారు తర్వాతఒకరినొకరు ఆలింగనము చేసికొని భాయీభాయీలైనారు. ఇకమీదకూ మాకూఎల్లప్పటికీ గోష్టి అని శపథాలు చేసుకొన్నారు

పత్రికాస్వీకారం

ఆంధ్రజ్యోతి

వారపత్రిక— సంవత్సరం చందా రూ. [illegible] (కల్దారు) ప్రకాశస్థానము, ౧౪౫, మింట్ స్ట్రీటు, మద్రాసు.

మాకిప్పుడే యీపత్రిక పంపబడినది—ఇది ఎనిమిదవసంచిక. ఇందు విలువ టలన్నవి [illegible] పదవేయబడిన ఆంధ్రకేసరి ప్రకాశంగారి పటం ముఖపత్రంపైకలదు— పుస్తకఆకృతి ఆకర్షణీయంగా ఉన్నది. వివిధమైనవి కలవు— చిత్రాలు [illegible] ప్రకటింపబడినవి—కథానికలు, స్త్రీసమస్యలు వినోదాలు ఇతరచర్చలు [illegible] పత్రిక ఆంధ్ర విద్యావంతులందరికిని ఆదరణయోగ్యంగా ఉన్నది. నిజాంరాష్ట్రములోని తెలంగాణా [illegible]పై పత్రికాధిపతులు శ్రద్ధవహించి ఈదేశమందలి ౭౦లక్షల ఆంధ్రులనుకూడ [illegible] మాటలగక.

ప్రకటించబడని వ్రాతలు

ఈక్రిందివిషయాలగూర్చి మాకుచేరియున్న వ్రాతలను ప్రకటించజాలనందుకు విచారిస్తున్నాము —

౧ ఆటవిక సహాయిత్వములు (శర్మ) ప్రకటించుటకు అవకాశములేదు)

౨ ఆరోగ్య రక్షణ (గద్యం)

౩ స్త్రీ [illegible]

౪ హైదరాబాదుఆయుర్వేద వైద్యులు (యిపూర్వము ప్రకటించిన సంగతులవే)

౫ ఆంధ్రోద్యమమునకు [illegible] తెలుగులో వ్రాసిపంపవలెను వ్రాసినవారిసంతకం లేదు, విలాసముఉండవలెను వ్రాసినవారి విలాసము సత్యమని [illegible]

౬ మహబూబాబాదు తాలూకాలోని [illegible] [ప్రాసినవారి పేరు సంతకములేదు]

౭ "ఓవర్నిమెంటా" పద్యాలు
. "సర్వం" (ప్రకటించము,
౯, శర్మకపద్యాలు

౧౦ ఖమ్మంమెట్టు మార్కెట్లు కమిటీవారిని బంధనలు, వర్తకసంఘమువారికి [illegible] (వ్రాసినవారిపూర్తి పేరు, విలాసములేదు)

౧౧ ఖమ్మంతాలూకాలోని పల్లిపాడు వెట్టిచాకిరి (వ్రాసినవారిపూర్తి పేరు, విలాసము లేదు)

౧౨ [illegible] (వి [illegible] మేమిలేదు)

౧౩ [illegible] యీచదివి [illegible]

౧౪ [illegible]

౧౫ [illegible]

౧౬ [illegible] (ప్రకటించజాల [illegible])

౧౭ [illegible]

ప్రపాలక సంఘము తీవ్రమైనచర్చలు

హైదరాబాదు (దక్కను), [illegible] హైదరాబాదు పురపాలకసంఘసమావేశంజరిగింది. శ్రీధరనాయకుగారు అధ్యక్షతవహించిరి— మొట్టమొదటపనియేమన శ్రీబీరారు యువరాజుగారికి ఆలీగడువారు 'డాక్టర్' బిరుదమిచ్చినందులకు సభవారు అభినందనతీర్మానంచేసిరి. ఇంకొకపనేమన ఈసభకుప్రేక్షకులు చాలామందివచ్చిరి. నగరములోని నీటిగొట్టాలపైమీటర్లతీసివేయు [illegible] దినవచ్చియుండిరి. [illegible] కులుగావచ్చినవారు [illegible] మాకు మాకుగావలెను [illegible] రికి "ఖుదాకే [illegible]" అనుకేకలువేయుచు [illegible] గారు చెప్పిరి. తాము న్యాయమైనపనిగాచేసిరి [illegible] ప్పవలసివచ్చెను. "మీరుమాటలు వేయుటకుగాని చప్పట్లుకొట్టుటకుగాని అధికారంలేదు, ఆవిధంగా చేస్తేబయటికి పంపివేయిస్తారు" ఇట్లువంటివి చినను ప్రేక్షకులువారిఆజ్ఞను లెక్కపెట్టలేదు.

శ్రీ బీరారు యువరాజుగారు డాక్టరు బిరుదమునుపొందినసందర్భంలో వారినిగౌరవించుటకై ౨౦౦౦ రూపాయిల వ్యయంఆంగీకరించబడెను

నీటిగొట్టాలపై మీటర్లు ఉండకూడదనియు పెట్టినవాటినిన్ని తీసివేయవలెననియు [illegible] పస తీర్మానంచెప్పెను, వారిల్లుచర్చించి [illegible] సించిరి— నీటిగొట్టాలమీటరును తీసివేయమనిప్రజలు సిరిపడుచుతడుగుటలేదు వారలుతమహక్కును సాధించుచున్నారు కొన్ని గొట్టాలకు మీటరుండుటేమి కొన్నిటికిలేకపోవుటేమి ఇదిఅన్యాయపుదంగాఉంది నీటిపైన గాలిపైన దేవునికైఅధికారంఉంది ప్రభుత్వంవారు నీటినిసప్లయిచేయులేరా.

హైదరాబాదు సరిహద్దుదాటి బయటిప్రదేశాలకు హైదరాబాదు ద్రవ్యంఎంతయోపోతూఉన్నది దానినెందుకుఆపివేయరు ఈరీతిపైపన్నుతీసుకొనుటను బదులుగాఅపైకొన్ని మిగిలించుకోండి. [illegible] ప్రభుత్వంవారు మీటర్లు అపై మీటరుతీసివేయకుంటే మేము [illegible] నిజాంప్రభువు గారితో మొరపెట్టుకొంటాము ప్రభుత్వంవారు దుబారాఖర్చులుచేయుచున్నారు ఒకరిస్థానంలో నలుగురినిఏర్పాటుచేయుచున్నారు [illegible] జీతాలు ఎక్కువగాఇస్తూవున్నారు ఇవన్ని మొదలువిడుకుతగ్గించరు మీటరుతీసివేయకుంటే మేముమామావాడలలో సత్యాగ్రహంచేయుచుంటాము

తర్వాత ఎల్. [illegible] గారు మాడుట్లామా "ఆ నన్యాయ పన్నును వెన్నుకుండే పైకంరాకూడినుండవచ్చును మరిఖర్చుతెట్లుభరించ వలెను" అనిసవాలుచేసిరి— చర్చయింకాముగియలేదు. [illegible] మారుచర్చింపబట్టై ఆపివేయబడెను

బీరారు యువరాజుగారు

శ్రీ బీరారు యువరాజుగారు ఆలీఘడ్ లో "డాక్టర్" బిరుదమును స్వీకరించి హైదరాబాదునకు తిరిగివచ్చినారు

పాల్వంచ సంస్థానము

శ్రీఅశ్వారావు ఆంధ్రభాషానిలయము

(స్వ. వి.) ౨౫-౧౧-౧౯౪౦

ఇచ్చటకు కమిటికార్యక్రమముపైన వేంచేసిన శాస్త్రవ్యులు కమిటిసహాయకార్యదర్శులు, అచ్చట గ్రంధాలయస్థాపకులు, కవులగు బ్రహ్మశ్రీ వెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రిగారు రయచేసిరి వారిమధ్యఆంధ్రభాషవస్తుల్యకార్యాలయము వారి వ్యాకరణభాషాపరీక్షలకు ఆంధ్రాభ్యుదయము అనువ్యాసమును వ్రాసి వ్యాకరణ ప్రవీణతను బిరుదమునువడసి, వారిబహూకృతినిపొందిరి ఆ ట్టిసందర్భమునవారిగౌరవార్థము ౨౬-౧౧-౪౦ తారీఖున గ్రంధాలయాధ్యక్షులు సభ్యులకును, మిత్రులకును అల్పాహారములొసంగిరి సాయంకాలము శ్రీ డాక్టరు బాబురావుగారి యాజమాన్యమున గ్రంధాలయభవనములో పమాశేశముజరిగెను. అధ్యక్షులు శ్రీ శాస్త్రిగారినిగురించి సభకు ఆలోకింగించి పుష్పమాలాంకృతులగావించిరి శ్రీ డాక్టరుగారు, శ్రీశాస్త్రిగారి భాషావేశనుగురించియుచ్చటించిరి శ్రీశాస్త్రిగారు ఆంధ్రాభ్యుదయమునుగురించి, ప్రాచీనాధునిక భాషాభివృద్ధులగురించియు ఆనాటిమహామ్మదీయ ప్రభువ్వులమునభాషలను. మనకవులను ఆదరించినవిధమునుగురించియు చాలావిపులప్రసంగించి తమకిని తిరుగనభినందించినందులకు కృతజ్ఞతను వెల్లడించిరి సాహిత్యవిద్యాప్రవీణశ్రీమృత్యుంజయ సోమయాజిగారు, విజ్ఞానశ్యకత్రగ్రంధాలయ ప్రయోజనమునుగురించియు, శ్రీ అమరవాదివేంకటకృష్ణయ్య మంత్రిగారు, కళాప్రపూర్ణ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి కవితాప్రశంసనుగూర్చియు ప్రసంగించిరి. శ్రీ చంద్రమౌళిశాస్త్రిగారు గ్రంధాలయమునాశీర్వదించుచు కొన్నిపద్యములచదివిరి. అధ్యక్షులకృతజ్ఞతాభివందనముతో మాశేశముముగింపబడెను.

రాత్రిపాఠశాలను మూయించుట

(స్వ. వి.)

హైదరాబాదు (దక్కను), డిసంబరు ౧ లాలుదరువాజలో మున్నూరుకాపు నవయువకమండలివారు రాత్రిపాఠశాలను నడుపుచుండిరి వానికిగాను నిజాంరాష్ట్రి మున్నూరుకాపు నవయువకమండలివారు సహాయము నెలనెలకు చేయుచుండిరి. నా, ౧౦ రోజులక్రింద షోలీసువారు వచ్చి మీవద్ద యేమైన సెలవున్నదా లేనిచో పాఠశాలనుమూసివేయవలెనని ఆజ్ఞాపించిరి స్థానికయువకులు. ఈవిషయమునయెటులోచక నిజాంరాష్ట్రి మున్నూరుకాపునవయువకమండలినాయకులకు తెలియపరచిరి ఆనాయకులు ఆంధ్రనాయకుల సలహానడుగుచున్నారు హైదరాబాదులోనే ఈవిషయమునయింతగా ౦ద రగోళముగానున్నప్పుడు, పల్లెటూరిలో విచారించేదిక్కు యెవ్వరుగలరు?

జోగిపేట

పన్నులీయ శక్తిలేని రైతుల మొర

(ఒకరైతు) ౨౫-౧౧-౪౦

మెదకుజిల్లాలోని అందోల్ తాలూకాపట్టి గ్రామాలు శౌదులాబాద్, అనుసానిపల్లి, పెద్దపురం శేరూరుబుడ్డపల్లె నేరడుగుంట యర్రవరం, రాంసానిపల్లి, అన్నసాగరం చింతకుంట, సుసంగిధన్నారం, మనుసానిపల్లి, ఓసుమాల్, చిటుకులసందు పొసానిపల్లి, జోగిపేట, అందోల్, శివ్వంపేట, చెవ్రటుకూరు మొదలగు అనేకగ్రామాలలో సకాలమున వర్షములుకురియక మృగశిరకార్తిలో కొద్దికొద్దిగా వర్షంపడి ఖరీఫు విత్తనాలువిత్తినారు ఆనాటనుండి కుంపురుమును పడి పైరులుకాలుపట్టి కలుపుతీయకుండా చెఱువుకుంటలలోకినీరురాక ఆబిసేద్యంచేసే వీలులేకుండ వున్నది ఉత్తరకార్తిలో కొద్దిగనీరువచ్చినందున మధ్య పుష్య కార్తులలో రోగపు ఏలనాడు వచ్చినందున పైరులలో పిలకపడక తెల్లగింజ కొద్దిమంది భూములలో పైరుకాను ధాన్యమువచ్చినది కొన్నిపూర్తిగ కొండకోగము పోలయినవి విత్తనములుకూడ కొన్నిచోట్ల రాలేదు ఆ పంటను సరిగా పండించి యీ సంవత్సరము సర్కారువారికి పన్నులు కట్టలేము దిక్కులేక ఏమి చేయుటకు తోచకున్నదని రైతులందరు తలపట్టుకొని దుఃఖించుచున్నారు ఇట్టి స్థితిలో సర్కారువారు దయతలచి రైతుల కష్టములను తొలగించవలెనని మనవి చేయుచున్నాము

కొలను పాక

హరిజనులు పాశవుకార్యములకు గురియగుట

గొల్లలకు మొరపెట్టుకొనుట

(స్వ. వి.)

తే. ౨౫

౧౩ తారీఖు జాగీరుతహశీల్దారు గారు, నవాబుగారు రానున్నారనియు కొందరు వారికనులువారి యింతేజాముకొరకు కావలసియున్నదని రాత్రి రాగంకు హరిజనపెద్దలను కచేరికిపిల్పించిరి వాండ్లు అక్కడికివెళ్ళగనే ఒకరొకరిని వెనుకకు తీసుక రావలెనని వారికట్టికొరకు లోపలికివెళ్ళగ నండ్లు తహశీల్దారు గారు తమపై దౌర్జన్యముచేయుచున్నట్లుగ్రహించి తప్పించుకొనుటకుపరుగెత్తిరి కాని అందులోగందరాముడు అనేవాడు సుమారు ౬౦సంవత్సరములవృద్ధుడు పట్టుబడెను వానికిబట్టుకొని తమయిష్టమున్నట్లు బాదిరి

౧౪ తారీఖు రా-౩౦ ని శ్రీటాస్కరు మరియు క్రొత్తకొత్వాల్ గార్లు జైనమందిరమును మాదకొలను పాకపవిత్రముచేసిరి సుమారు ౩౦ హరిజనులు దెబ్బలుతిన్న అవ్వప్పన్న వకమంచముపైవేసుకొని తీసుకవెళ్ళినదరఖాస్తు పెట్టుకొనిరి. తహశీల్దారుగారు తాముకొట్టలేదనియు యింతయుకల్పితమనియు చెప్పుకొనిరి, వెంబడి నల్లగొండజిల్లా తాలూక్దారు గారు వచ్చియుండిరి. వారిని విచారించుటకు కొరలుఅజ్ఞాపించి వారుఆలేరు వెళ్ళి అక్కడినుండి వకప్రయివేటు డాక్టరును దెబ్బలుతినినవానిని చూచుటకుపంపిరికాని డాక్టరుగారు వాడుగు లింతదానికే యింతగలాటాచేయుట యేమని దెబ్బలకుమందు పెట్టినామని వెళ్ళిపోయిరి. దానిపై హరిజనులుతృప్తిపడక మరుచటిరోజు భువనగిరికి వెళ్ళి డాక్టరుకుచూపించిరి వారుమరచు మూడురోజులతరువాతదెబ్బలుగుర్తింపబడుట కష్టమనియు యిప్పటికి రెండుగుర్తులుమాత్రముస్పష్టంగనున్నవనియుచెప్పిరి తాలూకుదారుగారి ఆజ్ఞఅయిన సరిఫికేటుయిత్తుమనిచెప్పగ దెబ్బలుతిన్నవాడు తాలూకుదారు గారికి దరఖాస్తుపంపుకొనెను

కొన్నిసంవత్సరములనుండి మాదుగులు ప్రతిదినము ౫ మందిపురుషులు ౫ మందిస్త్రీలు మొత్తము ౧౦మంది దినమంతపనిచేసెటివారు, వాండ్లందరికి రు ౧౦ లు మాత్రము సెగికి ఫలితము దొరుకుచుండెడిది ఈ పదమయమందిజాగీరుదారులతోటలలో పనిచేయవలసిఉండేదికాని, హరిజనులు యింతమందిమిపనిచేయలేమని పదేపదే చెప్పుకొనుటమువల్ల వెట్టిచాకిరినిగురించికచట్టములు ప్రచారమగుటవల్ల ౨ మందివచ్చినయిదేదు,

౧౦ లు సరిగయిత్తుమని మూడుసంవత్సరములక్రిందజాగీరువాండ్లుఒప్పుకొనిరి ఆదేమాదిరిగపని జరుగుచుండ యిప్పటితహశీల్దారుగారు పూర్వముమాదిరిగ ౧౬మందివచ్చినచే ౧౦ రూ॥లు యిత్తుననియు యీరోనినిడిమంది వచ్చిన యేమి ప్రతిఫలముయివ్వబడదని వాండ్లకు నెలనెలకు యివ్వవ ౧౦ ని సుమారుపదిమాసములనుండి ఆపివేసిరి దానిపయి హరిజనులు పలుసార్లు మొరపెట్టుకున్న మఅర్జ్యు రోదనములుగాపరిణమించుటచే యింకనల్గురు కొన్నిరోజులక్రిందతగ్గిపోయిరి దానిపై తహశీల్దారు గారు ఆలీరి వాండ్లను రాత్రిపిల్పించి కొట్టించిరి.

హరిజనులకు సుమారు ౩౫ ఎకరముఖుష్కి ౧౨ ఎకరములతరి కలదు,తరిఎప్పుడోకాని సాగుబడికాదు పన్నులో నాలుగ ణాలుహరిజనులు చెల్లింతురు తక్కినపన్నెండు ణాలు మాఫీయివ్వబడును, పూర్వమువాదిరిగ పురుషులు ఆడివాండ్లుపనిచేయకున్న యీ యినాములనుండి తొలగించి యింకొకరికియివ్వవలెనని జాగీరువాండ్లు తీవ్రంగ ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది.

సనాతన ధర్మమహాసభ వారికి

బిరాడుత్తరము మీరేతీసుకొని ఏండి

దేవాలయదుస్థితిను గోలకొండవార్తను గురించి నహబూబునగరంలో వైదభక్తసంఘముకు సభ్యులైన ౨౨ మంది పల్లా నృసింహశర్మ, మానికొండ లక్ష్మయ్య, తిరుమలాచారి, భట్ల నారాయణ, పెరుమాళ్ళ లక్ష్మీకాంతం, గుప్త, యల్లయ్య, శేషశాస్త్రి, గోపాల, రాముడు, రామచంద్ర వకీల, కురుమయ్య, సత్తాడు శ్రీనివాసాచారి, మిట లక్ష్మయ్య మున్నగువారి పేరులుఅతికించి పంపినవార్తను సనాతనమండలివారిప్పితమపైత్యముకొంతకలిపివ్రాసి దానితోకూడా ఒకజాబువ్రాసి అందు ఇట్లువ్రాసినారు "తాముపంపిన దేవాలయ దుస్థితిఅనువ్యాసము ఆటులనేప్రచురించుటకంటె కొంచముసంస్కరించుటమంచిది" వ్రాసినారు ఈవివరాలతోకూడి నజాబు నావద్దకువచ్చినది దానినిగోలకొండ పత్రికాలయములో పెట్టినాను తీసుకొనిపోగలరు.

ఇట్లు,

ఒక సనాతనుడు.

చింతపల్లి వీరరాఘవ కవి

మధురవాణీ విలాసము

ఈకవివరుని చరిత్రప్రకటింపవలసినదిగా "శ్రీయుగంటిజగన్నాథశర్మ వైద్య" గారు ౨౦-౧౧-౪౦ గోలకొండపత్రిక యందుకోరినారు."శ్రీలక్ష్మణరాయ పరిశోధకమండలి" ద్వారా నేనీగ్రంధము నుపరిశోధించినాను వివరణము నిందువెల్లడించుచున్నాను

మధురవాణీవిలాసముఆయిదాశ్వాసములపద్య కావ్యముతాటాకుల వ్రాతప్రతిమునఉపుటలగ్రంథము ౧౨౭ పేజీలన్నమాట. "నందననామ సంవత్సరమార్గశిర బహుళగురువారంవరకు కౌసు కర్రితిమ్మయ్యవ్రాసిన పుస్తకం సమాప్తం" అని గ్రంథాంతమున నుదు యిప్పటికిసరిగా౧౨౦సంవత్సరములనాడు గ్రంథము ప్రతి వ్రాసినట్లుతేలుతుంది, కానికవికాలమునునిర్ణయించుటకునవగు ఆధారములుగ్రంథమునకానరావు కవిగోత్రము తెలియలేదు ఆశ్వలాయనసూత్రుడుఈయనమాతామహులు-కౌశ్యపస గోత్రులు చిదిశెల్లివారు, పితామహుడు వీరరాఘవయ్యకు-అడ్రివెంకటార్యు, వెంకటార్య అనిగద్యమునవ్రాసినాడు, తల్లిలక్ష్మమ్మ, యితనికినరసమ్మయనుఒకతోబుట్టువుకలదు వెన్నెలగునో అక్కయగునో తెలియదు కవి తన వంశమంత పండితకవులతో నిండియున్నట్లుచెప్పినాడు. తనవంశమువాడగు యోగానందుడను నతడు "చంద్రాంగదోపాఖ్యానము"ను వ్రాసినట్లు చెప్పినాడితను వంశాభివర్ణనమున వేదవేదాంగవిదులు తనవంశమువారని వర్ణించుటవలన అద్వైత బ్రాహ్మణుడని ఊహించవలసివచ్చినది నియోగి అనుటకు ఏమియు ఆధారములుకనబడవు. కవికాలముగాని, నివాసముగాని గ్రంధమునుపట్టి తెల్పశక్యముగాకున్నది కాండిల్యొజ్జల గోత్రజుండు మిగులకాంతుండు గంగాపుర"అనిప్రారంభించినఒకశార్దూలవృత్తమున గంగాపుర వాసులనో లేక యింటిపేరుగలవారనియోవ్రాసి వారలను చింతలపల్లి వీరరాఘవ సదాన్వాదయ స్థితవీర రాఘవాఅనిసంబోధించినట్లు వ్రాసినారు ఈశాండిల్యగోత్రులైన కవిభక్తవారో లేక మిత్రులైన గంగాపురపు దేశపాండ్యా పెద్దలైన అధికారులు మరెవ్వరైనానో తెలియదు. బహుశః యిటువంటిదానిని ఆధారముగా గోరియే, "గోలకొండ కవులసంచిక"వారు కవిగంగాపురవాసుడని వ్రాసియుంటారు ఆశ్వాశాంతములందు గద్యయిట్లున్నది "ఇదిశ్రీమద్వెంకట రమణవీరప్రసాద పాత్రచరిత్ర అశ్వలాయనసూత్రపవిత్రవీరరాఘవ పౌత్రవెంకటామిత్ర పుత్రవిచిత్రకవితాభినీతనానావిధావధానలాఘవ శ్రీవీరరాఘవప్రణీతంబైన మధురవాణీవిలాసంబను మహాప్రబంధంబునందుప్రధమాశ్వాసము" షష్ఠేతక్కిన ఆశ్వాసాంతము అందును కలదు కానిగ్రంధము గాలాభాగము శిథిలమైనది వ్రాతయందిసంఖ్యేయములు, తప్పులుకలవు కొన్నిచోట్లఅప్పటికే శిథిలగ్రంధమునుండి వ్రాయబడినట్లు స్థలమువిడిచివ్రాసినారు. నిర్దుష్టముగ ప్రతినిగాని,శిథిలముగాని ప్రతిగాని ఎవరి యొద్దనైనా యున్నఎడల గోలకొండ పత్రికవారిద్వారా పంపించినఎడల గ్రంధమునుసాఫువ్రాయించుట, ప్రచురించుటయనునది లక్ష్మణరాయపరిశోధక మండలివారొనర్పగలరు

పండిత రామానుజస్వామి

శతావధాని, ఆయుర్వేదాచార్య

గోలకొండ గ్రంథాలయము

మైనాదేవి

కవి అంబటిపూడి వెంకటరత్నంగారు (ప్రకాశకులు, సాహితీమేఖల, ఘంటసాల గూడెం, చండూరుటపా, నల్లగొండజిల్లా. వెల గరు. ॥పుటలు ౧౩౦

మంచి శ్లోకాలు సిద్ధాలు. మంచిఆచ్చే కావి తప్పులు కొల్లించినారు ఇదిరెండుకథలున్నది ౧ మైనాదేవి, ౨ మొరాలకన్య

ఈరెండును ఉత్కృష్టనీతిపూరితములు, భారతీయ ఉత్తమప్రకృతులను వెల్లడిచేయునట్టివి యైయున్నది దేశభక్తని దేశ సేవను బాగుగా ప్రకటించ గాథలు. మైనాదేవి ౧౮౫౭ నాటి భారతీయస్వాతంత్ర్య యుద్ధములో ప్రధాన పాత్రధారియైన నానాసాహేబుకూతురు ఆమెను ఇంగ్లీషువారు తండ్రిపై కసితీర్చుకొనుటకుగాను సజీవంగా అగ్నిలోవేసి కాల్చినారు మహాఘోరమైనఘట్టా ఇందు తాంతియాతోపే గారు కూడా తుదిలో వర్ణింపబడినారు రెండవ దానిలో రంజిత్ సింగు గారికి ఖాల్సావారు ఇచ్చు శిక్షను బాగుగా వర్ణించినారు. కవిగారు మంచికథలనే తీసుకొన్నారు ఇట్టివే ఈకాలంలో మనకుకావలెను. కవికుమారులంతా ఈపద్ధతిసేవల బిచవలెను. ఇందింకొకవిశేషమేమనగ శ్రీ. సి వెం. రా ల. నరసింహారావుఅను సిరిదేపల్లి దేశపాండ్యాగారు ఈ గ్రంథానికి కృతిభర్త అయినారు మంచిసద్గ్రంథమును పోషించినారు సంతోషం మనరాష్ట్రములో కొందరు చచ్చుకవిత్వంవ్రాసి దేశముఖులపైకొన్ని స్తుతిపాఠంతోలాగి అచచ్చు గ్రంథాల అచ్చువేయించి, ద్రవ్యనాశనచేయుచున్నారు కొందరు పూర్వకవుల పద్యాలను కట్టలుకట్టలుగా అమాంతముగా ఆదేపనిగా దొంగతనంచేసి తమకనిముద్రించి మరలదొరలను దేశముఖులను ఆశ్రయించి నూర్లకొలదిగా రూకలను అచ్చుకొరకును తమకొరకును తీసుకొనుచున్నారు. అటుకాక యిచ్చట నరసింహారావుగారిపైకం సద్వ్యయమైనదని వారి నభినందించుచున్నాము ఈరాష్ట్రములో మంచి గ్రంథాలు వ్రాసే వారున్నారు వారికి తగినపోషకులే లభించలేదు పోషకులులేకకాదు. వారికి నచ్చచెప్పువారే కానరారు. నరసింహారావు దేశపాండ్యావంటి వారు బహుళమైన అంబటిపూడివంటి వారిని నూర్లకొలదిగాపోషించి ఆంధ్రభాషాసేవచేసి ఈదిక్కులేని తెలంగాణాభాషను చేయూతనొసగుదురుగాక.

Hindu Home rediscoverd

కర్త డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు పుటలు౨౭౭ వెల ౧-౮ అణాలు ప్రకాశకులు నవ్యాంధ్రాల్సు, పోస్టుబాక్సు ౨౫౧౧ మద్రాసు

ఇది ఆంగ్లగ్రంథము ను పరిశ్రద్ధ దేశీయనాయకాగ్రేసరుల సిద్ధహస్తములచే సృష్టి పబడినది

వివాహము

కర్త పండిత శివవల్లభగారు. అనువాదకులు వెలిజాల పురుషోత్తమాచార్య గారు పు ౧౯౩ వెలఒకఅణా దొరకుచోటు "హకీం జైరాందాసుగారు, బస్ స్టాండ్, కోఠి, హైద్రాబాదు (దక్కన్).

అంతా ఆయిన వెనుక రంతుఅన్నట్లు హిందూస్థానమంతటను నాగరిక సపంచపద్ధతిపై బాల్య వివాహనిషేధం కలిగినతర్వాత హైద్రాబాదులో ఉదిర తు వినబడుచున్నది. శుద్ధసనాతన సంస్థానమగు కొచ్చినులోకూడా "శారదాశాసనము" కావింపబడెను హైదరాబాదులో ఎక్కువలేనికల్లోలాలు కల్పించుచున్నారు సనాతనులనువారుకొందరు- వారికి మంచి వాతావరణము అదగణకూడా ఏర్పాటుచేయబడినది. ఇకవారికేమికొదువ! ఖండించేవాడు మనవాడైతే ఎక్కడ తూస్పుంటే నేమి? ఏమిటిట్టినా ఏమిబూతు వ్రాసినా చెల్లిపోతుంది ఈచిన్నగ్రంథములో వివాహచర్చచేసినారు. వేదశాస్త్రానుసారం వైదిక వివాహము త్రాలు ఎదిగినవారికేకాని పిల్లలకుకాదనియు, వివాహప్రమాణాలు పిల్లలుచేయుట హాస్యాస్పదమనియు, వైద్యములోను స్పష్టంగా ౧౬ఎండ్లతర్వాతనే కన్యకకు వివాహంచేయవలెననిఉన్నదనియుగూపి పవిడినది- "అష్టవర్షా" అనుశ్లోకం తప్పుడుశ్లోకంఅన్నారు- ఇందు మేమది మంచిశ్లోకమేఅంటాం. భయపడేదెందుకు! ఈశ్లోకాన్ని ఒప్పుకొన్నవారు "నష్టేమృతే" అన్న శ్లోకాన్నికూ ఒప్పుకోని తీరవలసివస్తుంది. మాకుప పారమ్యేది తీసుకొంటాము, సరిపోని వి ఎగురగొట్టాంఅంటె మేముగ్నూ అట్లే అంటున్నాము అని జవాబు.ఈగ్రంథాన్ని ప్రతి విద్యావంతుడును చదువవలెను

పట్టాభిగారిరచన ఎల్లప్పటికిన్ని అవండ నాయకములు ఉత్తమహాస్యరసము, మంచి అరితేరినశైలి, నూతనభావములు, అసాధారణ విషయాలను సామాన్యులకును అర్థమగునట్లుగా తేలికగా బోధించుట-ఇవి మన సీతారామయ్య గారిలోనివిశేషాలు ఈగ్రంథములో హిందువుల గృహకృత్యాలు, కుటుంబములోని ప్రతివారిస్థానము, మన ఆచారాలు భావాలు, మంచిచెడ్డలు అన్నీ లోపములేకుండా దాచకుంటా వర్ణించినారు ఇది అధునిక గృహ్యసూత్ర భాష్యమనిపరిగణింపవలెను. నవ్యాంధ్రాల్సు దీన్ని తెనుగులో తర్జుమాచేస్తేబాగుంటుంది గ్రంథకర్త గారు తెలుగుసపాఠ్యేలోగానే అనుమతిపొందితే బాగుండును ఇంగ్లీషువచ్చిన ప్రతిహిందువుకూడా దీన్ని చదువవలెను

ముల్కీ ఖద్దరు 'వస్త్రాలయము'

౯౧-౧౧-౧౯౪౦నాటి మీ"గోలకొండ" పత్రికలోవరంగల్లుగుమాస్త వెంకటనర్సయ్యగారి సంతకముతో "ఖద్దరు హెచ్చుధరలు" అను శీర్షికక్రింద ప్రకటింపబడిన విషయమును యెంతశ్రద్ధతోచదువవలెనో అంతశ్రద్ధతోచదివితిని- ఎగ్జిబిషన్ సార్లు వారు పద్మశాలీల మహాసభ యొక్కయు శ్రీయుత జె. శంకరసాగారియొక్కయు ఆమోదముబడయువలయునని వారియుద్దేశమై యున్నటులతోచుచున్నది. వస్త్రాలయము స్థాపింపబడినసాటినుండి నేటివరకు నేను హనుమకొండకు వచ్చినపుడెల్ల చాలాకాలమువరకు ఆఖద్దరు వస్త్రాలయములోనే గుడ్డలు కొనుచుందును. ఇక్కడ ఈ శుద్ధఖద్దరు వస్త్రాలయముతప్ప వేరొకటి లేదు. గుమాస్తా గారు వ్రాసినటుల ప్రశంసనీయులైన శ్రీ శంకరసాగారిని, కేవలము మిల్లులద్ది వస్త్రాలయము బహుత్రవములనోరిప్పు ఆవర్యమ్రాయునుగా నిలబడియున్న ముల్కీ ఖద్దరు వస్త్రాలయమును కేవలము పడగొట్టవలెనన్న యుద్దేశ్యముచే కల్తీ ఖద్దరును తక్కువ ధరలకు విక్రయించిన వారిని స్తుతించుటచే వారికేదో స్వలాభము ఉన్నటుల తోచుచున్నది వెంకటనర్సయ్యగారు శుద్ధ ఖద్దరు కల్తీ ఖద్దరులో గల వ్యత్యాసములను తెలుసుకోలేక పోయిరి వస్త్రవాడలోకూడ యిట్టికల్తీఖద్దరు మకాణములు గలవు వారిని పేర్కొని వారలనునిందించుటకేగని పని-కేవలము వొడ్డుగడ్డ చౌకధరలోదొరకునది-ఖద్దరని భ్రమపడ్డరేకాని, వెంకటనర్సయ్యగారు ఖద్దరువ్యాప్తిలో నేమి యుద్దేశమున్నదో తెలుసుకొన ప్రయత్నించలేదని తోచుచున్నది. ముల్కీ ఖద్దరువస్త్రాలయమువారలపై నిందమోపుటకు వారెట్లు సాహసించిరో జె. శంకరసా గారియు ఇతరులు స్వలాభాపేక్షకై మిల్లు గుడ్డలలోగూడా కల్తీఖద్దరును విక్రయించి పైవారితోపోటీచేయుచు ఒక ఖద్దరుగుడ్డనైనను తాము వాడక వారిని ప్రశంసించుట వీరికేతగు ముల్కీ ఖద్దరువస్త్రాలయమునుగూర్చి వారికి ఏమాత్రము తెలియదు. ముల్కీ ఖద్దరు వస్త్రాలయమువారు కడుపవితులు- వెంకటనర్సయ్య గారికి సందియమున్న స్వయముగా వెళ్లి కనుగొనవచ్చును, ఆ చేయక ఈపద్ధతిఅవలంబించుట చాల శోచనీయము-

ఇట్లు

కే. వేంకటరామరావు

కార్యకర్త, హిందూప్రజామండలి, హనుమకొండ.

ఈసారి సంఖ్యగాదు ప్రధానము

ఇప్పటి కాంగ్రెసు సత్యాగ్రహ లక్షణము

మౌలానా అజాదు గారి వివరణము

డిసెంబరు ౧వతేదిన వర్ధాలో సేఠ్ జమ్నాలాల్ బజాజుగారి అధ్యక్షతన జరిగిన ఒక బహిరంగసభయందు ఉపన్యసించుచు మౌలానా అబుల్ కలాం అజాదు గారు ఉపన్యసించుచు ఇప్పుడు సత్యాగ్రహుల సంఖ్య ప్రధానముకాదు, ౧౯౦లక్షల కాంగ్రెసుసభ్యులును, ౧౯౩౫సం॥ భారతరాజ్యాంగ శాసనము ప్రకారము ఓటు హక్కుగల కొన్నికోట్లజనులును ఎన్నుకొనబడిన ప్రతినిధులైన సత్యాగ్రహుల శుద్ధ నిష్కాపట్యము పవిత్రత సుగుణములే ఇప్పుడు ప్రధానములు అని చెప్పిరి [illegible]

[illegible]

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర మార్గశిర శు॥ ౧౦
సోమవారము

ప్రభుత్వ నివేదిక. ౧౩౪౭ ఫ.

అన్ని శాఖల యొక్క మొత్తము ప్రభుత్వ నివేదిక ఒకటి ప్రకటించుట ఆచారమైయున్నది. అన్ని నివేదికలలో ఈ నివేదికయే అగ్రస్థానము వహించినట్టిది. ప్రభుత్వమువారు ప్రజలకొరకు చేయుచున్న పని ప్రజలకు తెలుపుకొనుటయీ నివేదికలలోని ముఖ్యోద్దేశము. ప్రజలు, ప్రజాహితసంఘాలు, విజ్ఞానవంతులు, పత్రికలు ఇవన్నియు నివేదికలపై తమ అభిప్రాయ మియ్యవచ్చును. బ్రిటిషిండియాలో గతసంవత్సరము నివేదిక ఈ సంవత్సరములో ఆరు మాసాలుగడిచేవరకు బయలుపడును అది సరియైన పద్ధతి. ఆప్రకారం చూచిన మనకిప్పుడు ౧౩౪౯ ఫసలీనాటి నివేదిక అందవలసియుండెను. కాని ౧౩౪౭ ఫసలీ నివేదికయే మన కందినది నాటి ముచ్చటల విషయమై ఇప్పుడు చర్చించుటవలన లాభముండదు. కావున ప్రభుత్వమువారు ఈ సంవత్సరాంతములోపల ఏవిధముగానైనను కఠినముగా మందలించియైనను తమ తమ కచ్చేరీల నుండి ౧౩౪౮, ౧౩౪౯ ఫసలీ నివేదికలు సిద్ధము చేయించి ప్రచురింతురుగాక

ఈ ౧౩౪౭ ఫసలీనాటి నివేదికను మేము పై కారణాలచేత విపులముగా చర్చించము. చాల సంగ్రహముగా అందలి విశేషాలను సూచింతుము.

ఈ నివేదికాకాలములో నానావిధమైన ప్రజాహితశాసనాలు కావింపబడెను రైతుల ఋణబాధా నివారణ, భూపరాధీన శాసనములు, వడ్డీశాసనాలు పరిష్కార సంఘాలు ఇవన్నీ ఈసంవత్సరమే చేసినారు. ఇంకను గ్రామపంచాయతీలు, ఒకే నమూనాతూకము కొలతలు, వ్యవసాయ కూసంఘాలు, రైతు హక్కుల రికార్డుశాసనవ్యాప్తి ఇట్టి వెన్నో చేయదలపెట్టినట్లు ఇందు తెలిపినారు. కాని యీనాటివరకివి కాలేదు.

సాంఘిక శాసనములలో శేక లేక ఒక వితంతూద్వాహ శాసనం కావింపబడినది. ఇదే ఈ శతాబ్దపు సంస్కారపుశాసన మింతవరకు వచ్చిన వాటిలో. ముందుసంగతి పెరుమాళ్ళకెరుక.

ఈ నివేదికాకాలములోనే నగరంలోను, జిల్లాలలోను హిందూ ముసల్మానుల కలహాలు, అల్లరులు, ఖూనీలు, లాఠీయుద్ధాలు అసహ్యరూపములో ఈ రాష్ట్ర చరిత్రలో యెన్నడును లేనివిధానముగా విజృంభించి రాష్ట్రచరిత్రకు కళంకము నాపాదించెను.

మన ప్రభుత్వమువారు మిలిటరీపై ఇంచుమించు ౮౦ లక్షలు ఖర్చుచేసినారు. సిపాయీలసంఖ్య ౨౩౯౧ ఇరు కాక ఇర్రెగులర్ "బేకాయిదా" ఒకటి కలదు అందు ౧౦౫౮ మంది లను ౧౫౦౭ గుర్రపుదళము కలదు. దీనిపై ఇంచుమించు ౨౧ లక్షలు ఖర్చు చేసినారు. ఈ కాల్బలములో ౪౦౯౦ మంది అరబ్బులు నగరంలోను ౨౦౬౬ మంది అరబ్బులు జిల్లాలలోను కలరు అనగా బేకాయిదా సైన్యములో ముప్పాతికవంతుమంది అరేబియానుండి వచ్చినవారే. ఇది రాష్ట్రపు ముల్కీలకు తీరని నష్టము. ఏ అరేబియానుండియో వచ్చిన వారిపై అగెలతులలోముప్పాతిక భాగమగు ౧౯ లక్షల రూపాయలు ఖర్చు పెట్టుచున్నారు. ఇదే మొత్తాన్ని మన రాష్ట్రములోని హిందూ ముసల్మానులపై నకాని లేక తుదకు ముల్కీముసల్మానులపైనకాని ఖర్చుపెట్టియుండిన నేమేకాదు ముల్కీలందరు సంతోషింతురు. అరబ్బులయం దవిశ్వాసపాత్రులు అంతకు మించిన బలాఢ్యులు మన రాష్ట్రములో దొరకకపోగ

మన రాష్ట్రములో పరిశ్రమల అభివృద్ధికై ఒక "వ్యాపారపరిశ్రమ శాఖ" కలదు. అందులో "పరిశోధన" శాఖ ఒకటి కలదు. ఈ నివేదికలో సహాయము పొందునట్టి పరిశ్రమలపట్టీలను చూచిన జంపుఖానాలు, తివాసీలు, సిగరెట్లు, సిమెంటు, ఇనము, గుండీలు, రంగు, చలువరాయి, అద్దము, బిస్కిట్, పరిశ్రమలు పేర్కొనదగినవని విశదమగును

వైద్యవిషయంలో ఒక ముచ్చట మాత్రం చెప్పదగినదిగా ఉన్నది. అదేమంటే ఆయుర్వేదాన్ని యునానీకి అనుబంధముగా చేయుటపైగా దానికి ౩౫౦౦౦ రూపాయిలు మాత్రమే ప్రత్యేకించుట. ఆ ప్రత్యేకించినది నేటివరకును ఎవరికిన్నీ దేనికిన్నీ ఇయ్యకపోవుట. ఈ ౩౫౦౦౦ ముచ్చటను మేము ఈ మూడెండ్లనుండిన్నీ వినుచున్నాము. కాని ఇంతవరకున్నూ దాని అతిగతి ఎవ్వరికిన్నీ తెలుపలేదు

మతశాఖానివేదిక ఎందుకో ప్రత్యేకమైనట్టిదివచ్చుట మరల నిలచిపోయినది ౧౦ ఏండ్ల కొకమారు ప్రకటించి తేనేకాని లేకుంటె మాప్రత్యేకతయేమి అనేధోరణిలో మతశాఖవారున్నారేమో అదిన్ని తెలియదు మతశాఖపై ఎంతవ్యయమైనది వివరాలు బాగా తెలుపలేదు హిందూదేవాలయాలపై అనాదిగావచ్చే ఇనాముల ముచ్చట తెలిపినారు. ముస్లిం మసీదు దర్గాలకెన్ని ఇనాములు ప్రత్యేకింపబడినవి తెలుపలేదు ప్రభుత్వమువారు వివరాలు తెలుపుచో ఏటట ఎన్ని మసీదులపై ఎంత, ఎన్ని దేవాలయములపై ఎంత, ఏ యే మతవిద్యపై ఎంత,ఏయేమత పాఠశాలలపై ఎంతెంతవ్యయము చేయుచున్నారో అట్టివి వివులముగా ఇచ్చినబాగుండును లక్ష్మణరాయపరిశోధక మండలివారివలెమన ఆశాఖవారొక తెనుగు శాసనాల గ్రంథాన్ని అచ్చువేయుచున్నారని ఈ ౧౩ నివేదికలో తెలిపినారు ౧౩౫౦ ఫసలీ వరకైనను అది బయలుపడలేదు అన్నిశాఖల నివేదికలను స్థా

నిక పత్రికల కంపుటను కానిపురాణిత్వ శాఖానివేదికలు మాత్రము పంపు ఆచారము పెట్టుకొనినట్లున్నది. అదెందులకో? తక్కిన శాఖలలోని విషయాలలో ప్రజలకు అంతగా అవసరము లేదా? నింపాంగిక అంశాలంతగాలేవు

ఖమ్మంతాలూకా ఆంధ్రజన సంఘము

విజ్ఞప్తి

ఖమ్మం, తాలూకా ఆంధ్రజన సంఘము ౨౩-౧౧-౧౩౪౨ఫ. రోజున స్థాపింపబడినది దాని నిబట్టి తాలూకాసంఘస్థాపనజరిగి ఇప్పటికి ౧౦ దున్నర సంవత్సరముల కాలమగుచున్నది అప్పటికి మననిజాంరాష్ట్ర ఆంధ్రతాలూకాలలో నెక్కడను తాలూకా ఆంధ్రజనసంఘములు స్థాపన జరిగియుండనందున ప్రప్రథమస్థాపనగౌరవము ఖమ్మంతాలూకాకే చెందియున్నది ఆయనంతరము కొన్ని సమావేశములు జరుగబడి యనేక ముఖ్యవిషయములపైన చర్చలుకాబడి తీర్మానములు జేయబడి అందుకొన్ని పత్రికాముఖమున ప్రకటింపబడియు, కొన్ని ప్రభుత్వకార్యాలయముల కంపబడియు, కొంతపని జరుగబడియున్నది ఎంతకాలమునుండియో ఆంధ్రమహాసభల పక్షమునను స్థాయిసంఘమువారి పక్షమునను వరంగల్ జిల్లా మండల మహాసభయు జిల్లాసంఘస్థాపనజేయుట కంతెంతో ప్రయత్నము లొనరింపబడియు కార్యకారికాక వదలివేయబడిన నీపనిసిగూడ ఈ తాలూకాసంఘమే తనకృషి మూలముగ నెరవేర్పగలిగిన ప్రథమగౌరవమును దక్కించుకొనినదై నది ఇప్పటికొంతవరకు సేవజేయుచువచ్చి ఇటీవల తనకార్యోత్సాహమునం దుస్తబ్ధత వహించినది. ఇందలి కార్యనిర్వాహక వర్గమువారందును తాలూకాసంఘ కార్యనిర్వహణమునందు శ్రద్ధాసక్తులను వినియోగించుట నేమరినవారైరి దీనికి ఎన్నో అంతరంగిక కారణములు కలిగియున్నవి కొన్ని విభేదములున్ను యుత్పన్నములైనవి దీనిలన సేవనియుజేయుటకు వలనుకాకపోయి యాగిపోవలసివచ్చినది మొత్తముపైన ఇటీవలఈమండలములోని తక్కిన తాలూకా సంఘములకన్న వెనుకపడిపోయినదను యపవాదు కొనవలసినదైనది. దేశములో అన్నిటికన్న ముస్ని మేల్కొని ఎన్నో ఘనకార్యములచే విన్నాణమొందిన ఖమ్మమునకీ శంక మాపాదించగూడదు

ఈఖమ్మము పురములో నింతకుక్రితము గాని ఇటీవల గాని ఎన్నోసంఘములు, సంస్థలు లెక్కకుమిక్కిలి బయలుదేరినవి. సంస్థాపితానేక సంస్థలలోను ప్రసిద్ధిగాంచుచున్న నీఖమ్మమునందు అన్నిటికిని మూలమాతృక యనదగు నీతాలూకా యాంధ్రజనసంఘ నిర్వహించుటయందు దక్షత బూనుట ఖమ్మంవంటి నాగరికతస్థాన వాసస్థలమగు ఖమ్మంతాలూకా గ్రామస్థులకును తగినవిషయముకాదు

నిజాంరాష్ట్రాంధ్రజనసంఘ శాఖయే, ఖమ్మం తాలూకా యాంధ్రుల సర్వతోముఖాభివృద్ధికి పాటుబడి ఇక్కడనుల యన్ని సంస్థలకును వహాయ్యపడునదికావలసిన నీసంఘమున సారసామర్థ్యమునుగూర్చుట కందరును విభేదములను వదలి కొద్దిపడవలయును విభేదములవలన మనమేపని జేయుటకును శక్తి సోగొట్టుకొనువారమై దేశహితకార్యములకు భంగములను కల్పించినవారమగుదున్నాము గావునఅట్టివారిక తావియక కార్యకర్తలను కార్యాచరణను ప్రాధాన్యతగ గొని సమానబుద్ధితో సహాయ పడవలయును

ఈసాంఘిక లక్ష్యతకును దీనిద్వారా మండల రాష్ట్ర ఆంధ్రజనసంఘమునకు బలము కలుగుటకు ఆంధ్రజనసంఘ నియమావళి ననుసరించి వర్గభేదములనువీడి విరివి గానిందు సభ్యులుగా తాము చేరి యువకులజేర్పించియు సభ్యత్వరుసుము పావులా అను మరియితర విరాళముల నొసగియు ఆంధ్రోద్యమమునకు ఇమ్మికలుగ జేయవలయునని ఖమ్మం తాలూకా అన్ని వర్గములవారిని ప్రార్థించుచున్నాను

కార్యనిర్వాహక వర్గ సభ్యులును మునుపటివలె గాక ఇకముందునుండి కర్తవ్యశ్రద్ధాళులై పెక్కు సమావేశములలో తప్పకుండా పాల్గొనుచు అందు గావింపబడుతీర్మానముల యాజ్ఞప్రకారము వ్యవహరించుచు తాలూకాగ్రామములను సంచరించి పర్యటించి వందలకొలది విశేషసంఖ్యలతో సభ్యులనుచేర్పించి ఆంధ్రోద్యమ ప్రచారమును విరివి గావించవలయునని విన్నవింపబడుచున్నారు

ఇట్లు విన్నవించువిధేయుడు
జిడికంటి రామరావు
ఖమ్మంతాలూకా ఆం.జ.సం అధ్యక్షుడు

"గైరముల్కీ,, ప్రధాన న్యాయమూర్తి

హైదరాబాదు గవర్నమెంటు బహిష్కార్, ౪,

ఇంతలో హైదరాబాదు ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తిగారి ఉద్యోగకాలం పూర్తిఅయిపోతున్నది వారిస్థానములో లాహోరులోనిఒక బ్యారిస్టరుగారు నియమింపబడనున్నారనిగట్టిగా వదంతులు బయలుదేరినవి అప్పుడేకొందరు పెద్దమనుష్యులు ఆయనకుతంతిలద్వారా అభినందనాలిచ్చినారని వినుకరిగా ఉన్నది ఇతడు రాష్ట్రీయుడు ముల్కీకాడు అందుచేతగైరముల్కీ ముల్కీవైనవకీళ్లకు ముఖ్యంగా యిదిచాల అన్యాయం అనిపించింది అందుచేత ఈక్రిందితీర్మానమును ఆలోచనార్థము వకీళ్ల సంఘములో ప్రవేశపెట్టబడినది.

"హైదరాబాదు హైకోర్టువకీళ్లసంఘమువారు ప్రధానన్యాయమూర్తిఉద్యోగంపై బ్రిటిషిండియాలోని ఒకఅడ్వకేటును ఏర్పాటుచేయుచున్నారని విని అత్యంతశాంతిరహితముతో కూడినదైపోయినది ఆలాహజరత్ గారి అనేక ఫర్మానులు రాష్ట్రీయులను నియమింప గూడదని శాసించినవి ఈదక్కన్ దేశములో హైకోరుస్థాపితమై అర్ధశతాబ్దముఅయిపోయింది ఇక్కడి వకీళ్లలో కావలసినశక్తిమంతులు ఈపనికితగినవారున్నారు. ఇక్కడిఆచారాలు భాషతో ఏమిన్నీ పరిచితిలేని బయటవాన్ని పట్టుకొని వానికిఉన్నత స్థానమిచ్చుట మితిమీరినఅన్యాయం ఈగైరముల్కీ నియమకముల్ల ౫౦ఏండ్లుగడిచినఈరాష్ట్రంలోని జడ్జిలలోగాని, వకీళ్లలోగాని ప్రధాన న్యాయమూర్తిపదవికి తగినవాడుపుట్టక పోయెనని అగుపిస్తును. ప్రభుత్వముయొక్క ఈవ్యవస్థచేయుచున్నట్టి పద్ధతిచాలాఅశోభనముగాను ముల్కీలకుకష్టకారిగానుఉన్నది గావునఈసంఘమువారు ప్రభుత్వమువారిని ప్రార్థించుటఏమన ప్రధానన్యాయమూర్తిపై బయటవాని నెవ్వనికాని ఏర్పాటుచేయకూడదు.

క్రొత్తన్యాయమూర్తి ?

అయితే హైకోర్టు వకీలసంఘమువారి తీర్మానానికిగురియైన గైరముల్కీ ఎవరు? ప్రభుత్వమువారు హైదరాబాదు ప్రధాన న్యాయమూర్తిగా లాహోరునగరనివాసులైన డాక్టర్ ఖ్వాజా మహమ్మద్ నూరుద్దీన్ బి.ఏ. ఎల్. ఎల్. బి. ఎల్. ఎల్. డి. బ్యారిస్టరు అనువారిని నియమించనున్నారని వదంతులుబయలుదేరినవి ఈ డాక్టర్ నూరుద్దీన్ గారినిగురించి "హూయిజ్ హూ" అనుగ్రంథములో ఈవిధము వ్రాసినారు

"వీరి జననం ౧౮౮౭ సప్టెంబరు ౧౫ వాలో ఇస్లామియా కాలేజిలోవిద్య నేర్చినారు లాహోరు ఇస్లామియాకాలేజిలో గౌరవఇంగ్లీషుసాహిత్యాచార్యులు ౧౯౦౬నుండి౧౯౧౫వరకు పంజాబ్ విద్యాపీఠముసభ్యుడు,౧౯౧౭. లాహోరు ఇస్లామియాకాలేజి గౌరవ కార్యదర్శి ౧౯౨౧ నుండి. పంజాబ్ ముస్లిం విద్యామహాసభయొక్క గౌరవకార్యదర్శి ౧౯౨౨నుండి పంజాబుముస్లింలీగు గౌరవకార్యదర్శి ౧౯౧౯నుండి. అఖిలభారత ముస్లిం సంఘంకారనిర్వాహక సభ్యుడు అఖిలభారతముస్లిం కాన్ఫరెన్సు కార్యవర్గ సమితి సభ్యుడు నార్త్వెస్టురెల్వే ముస్లిం నౌకరుల సంఘాధ్యక్షుడు అఖిలభారతముస్లిం సభాపతి,నవంబరు ౧౯౩౩లో లండనులో జరిగిన పార్లమెంటరీ జాయింటు సెలెక్టు కమిటీ యెదుట సాక్ష్యానికి గాను వెంచేసియుండెను వీరివిలాసము " మెక్లియోడ్ రోడ్డు, లాహోరు"

అల్లరుల విచారణ కమిటీ

ఉస్మానియా విద్యార్థుల అల్లరుల విచారణకమిటీ ఇంకా రెండు వారాలుపాటు పనిచేయునట. ఖాజా మహమ్మద్ హుసేన్ గారిసాక్ష్యం గైకొన్నారట విద్యాపీఠంవారి సాక్ష్యం ఇంకా తీసుకొందురట

బిరాదుయువరాజుగారు

హైద్రాబాదు(దక్కన్) బహిష్కార్ ౪ శ్రీబిరారుయువరాజు గారు అలిగడ్ విద్యాపీఠమువారి డాక్టర్ బిరుదమును పొందివచ్చినసందర్భములో వారిగౌరవార్థము జాగీర్దారుసంఘంవారొకవిందుచేసి వారికి అభినందనపత్రమును సమర్పించిరి దానికిప్రత్యుత్తరముగా యువరాజులంగారిట్లు సెలవిచ్చిరి —

"మీరు ఆసఫ్ జాహీవంశంపట్ల చూపినభక్తి విశ్వాసములు నాకుచాలాఆనందముకలిగించింది ఆ ఫ్ జాహీ పరిపాలనంలో జాగీర్దారుసంఘానికి ప్రత్యేకతకలిగింది. ఈసంఘమువారు ప్రజలకును ఆసఫ్ జాహీవంశానికి జేసిన సేవచరిత్ర ప్రసిద్ధం జాగీర్దారుసంఘము మేలుకొన్నదని అభినందనపత్రములో వ్రాసినారు అదినాకుమరీ ఆనందం కలిగించింది ప్రపంచమెట్లుమారుచున్నదో మీకుతెలుసుకదా. ఈసంఘమువారు విద్యావిషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించవలెను. మనఅదృష్టంచేత మనప్రభువులంగారికాలంలో విద్యాప్రవాహమే ప్రవహించుచున్నది అందులో జాగీర్దారకాలేజిఒకటి మీరు దేశాభ్యుదయానికి తోడ్పడుదురుగాక!"

మెదకు

ఆర్యసమాజము స్థాపన

(ఒక విలేఖరి)

౨౯-౧౧-౧౯౪౦

ఈగ్రామంలో క్రైస్తవులది పెద్ద చర్చియు సూబా మరియు జిల్లాఆఫీసులన గొప్పపేరొందినగ్రామము.

పండితజనుదేవసిద్ధాంతరత్న ఆర్యసమాజ ప్రచారకులు ఆరుదెంచి వాల్మీకిలో కృషిచేసి సమయువకులను ప్రోత్సాహించి ఆర్యసమాజ స్థాపనము సాయంత్రము ౫ గంటలకు స్థాపింపబడెను ౧౪ మందివరయువకులు సభ్యులు గా చేరిరి వారు చాలగూఢచాలవృద్ధిలో నేనున్నది. ఠాకుమందు విద్యార్థులు హిందీ నేర్చుచున్నారు

సమాజపు ఎన్నికలు

అధ్యక్షులు — ...లింగము,
ఉపప్రధాన్ — రాములు,
మంత్రి — కేశవరెడ్డి,
ఉపమంత్రి — సూర్యనారాయణ

కాంగ్రెసు సత్యాగ్రహము

గాంధిమహాత్ముని ఆదేశము

సత్యాగ్రహము చేయునపుడు ప్రజలు ఎట్టిగందరగోళము చేయరాదనియు, శాసనోల్లంఘనముసంగతిని ముందుగా అధికారులకు తెలియజేయవలసినదేగాని ప్రజలకు తెలియ జేయరాదనియు, గాంధిమహాత్ముడు డాక్టరురాజేంద్రప్రసాదుగారికి పంపిన టెలిగ్రాములలో కోరినారు.

బీహారురాష్ట్రపుపూర్వ ప్రధానియగు శ్రీకృష్ణసింహా గారిసత్యాగ్రహ సమయమున జరిగిన అల్లరులసంగతి తెలిసినతర్వాత గాంధి మహాత్ముడు రాజేంద్రప్రసాదుగారికీ విధముగా తంతిపంపెను. "బిహారుకథమనస్సుకు కష్టము కలిగించుచున్నది అన్నిటిలోకి ఉత్తమమైన రాష్ట్రముమనస్సుకు కష్టముకలిగించుటకు కారణమేమి. ఎట్టిఅల్లరులుగానిజరుగరాదు". అందుకు రాజేంద్ర ప్రసాదుగారీక్రిందితంతిని పంపినారు "భాయి శ్రీకృష్ణసింహా గారిసత్యాగ్రహము నవంబరు ౨౭ వతేదిన అలరిచేత శంకితమైనది, మరలయిట్టివిజరుగకుండ వెంటచర్యగైకొనబడినది. మరలజరుగ రాదనియే ఆశించుచున్నాను"

ఆసెంబ్లీసభ్యుడును, హరిజనుడునునైన శ్రీస్వామి నాగయ్యగారు డిసంబరు ౨వతేదిన రాజంపేటకు ౨మైళ్ళదూరములో వుండే కూచివారిపల్లెగ్రామములో సుమారు రెండువేలప్రజలసమక్షములో యుద్ధప్రతికూల కేకలువేసి సత్యాగ్రహమొనర్చిరి. అనేకమంది స్త్రీలు, బాలురు కూడవచ్చియుండిరి

కడప అసిస్టెంటు సూపరింటెండెంటుగారు జిల్లామేజిస్ట్రేటుగారిఉత్తరువుపై ఇండియారక్షణచట్టముక్రింద నాగయ్యగారినిఅరెస్టుచేసి, మోటారుబస్సులో వెంటనే రాజంపేటకుతీసుకొనిపోయి, రాజంపేట జాయింటుమేజిస్ట్రేటుఅయిన శ్రీ శ్రీనివాసన్ ఐ.సి.యస్ గారి యెదుట హాజరుపెట్టిరి.

జాయింటుమేజిస్ట్రేటుగారు విచారణ పూర్తిఆయినతర్వాత శ్రీ స్వామి నాగయ్యగారిని ౩౮ [X] ఇండియారక్షణచట్టముక్రింద నేరస్థునిగా తీర్మానించి అరునెలలు కఠినశిక్షయొసగిరి "సి" క్లాసుమాత్రమేయొసగియున్నారు.


కోర్టుభవనమువద్దవిచారణచూచుటకు నూర్లకొలదిప్రజలువచ్చియుండిరి శ్రీనాగయ్యగారికి కోర్టులోకూర్చునుటకు కుర్చీయివ్వలేదు

శ్రీమతి పండిరిజగదంబ (సోషలిస్టు) గారిని ఇండియారక్షణ నియమాలక్రిందపోలీసువారు వారు నవంబరు ౩౦వతేదీనఅరెస్టుచేసిరి. ఈమెను వేలూరుజెయిలుకు రిమాన్డుగాతీసికొనిపోయిరి

చిత్తూరుజిల్లాబోర్డుప్రెసిడెంటు శ్రీ టి ఎన్. రామకృష్ణారెడ్డి ఎం ఎల్ ఏ. గారు డిసంబరు ౧౩వతేది మదనపల్లిలోసత్యాగ్రహమును ప్రారంభించెదరని రూఢిగ తెలియుచున్నది వీరుమదనపల్లిలోని ఖాదీభాండారువద్దసమావేశమైన సభలో యుద్ధప్రతికూలమైన యుపన్యాసముల నిచ్చెదరు.

పూర్వము మదరాసుడిప్యూటీ మేయరు శాసనసభాసభ్యుడునునైన శ్రీ-సి-ఎం- ఆదికేశవులు నాకర్ గారు డిసంబరు౪వతేదిఉదయం ౧౧గంటలకు సత్యాగ్రహముచేయుటకు మదరాసులో గిరువత్తియూరు త్యాగరాయచెట్టి పార్కు-ఎదుట జనమునుద్దేశించి మాట్లాడుచుండగా పోలీసులచే అరెస్టుచేయబడి జార్జిటౌనులో రెండవప్రెసిడెన్సీ మెజస్ట్రేటుఎదుట విచారింపబడి ౬ మాసములు విడికైదుశిక్ష విధింపబడిరి "బి"క్లాసు సిఫారసు చేయబడెను-


సర్దారు సంపూర్ణసింగు గారు డిసంబరు ౨౧ తేది సత్యాగ్రహంచేసినందున ఆనాడు అరెస్టు చేశారు ౨౮వతేది నాటసాయంకాలందాకా సింగుగారు కోర్టులోవుండవలెను, జుర్మానాక్రింద వకఅణా చెల్లించవలెనుఅని వీరిశిక్ష విధించబడెను-



కత్తితో పొడిచినట్లు బాధ

చురుకుగాపోట్లు పొడిచినట్లుండే బాధలు, రాత్రులయందుయు మీకు నిద్రపట్టనీయకుండా చేసి పనిచేయుట కష్టతలసుగాచేయును. అవియన్నియు కొంచెము లిటిల్సు ఓరియంటలు బాంరుద్దినవెంటనేమాయమగును.

తలనొప్పి, వీపులోనొప్పి, బెనిపోటు, పంటినొప్పి, మరియు ఇతరకండరముల నొప్పులు ఈమందుయొక్క గుణము చేతగ్గిపోవును ఇదిఅసమానమైనది- ఒకసారిఉపయోగించినచో ఎల్లప్పుడు అదే వాడెదరు-



లిటిల్సు

ఓరియంటల్ బాం

కడుపులోబాగాగా ఆహారములేనప్పుడు కూడా రోగిఆహారము వద్దనును

మలేరియాజ్వరపీడితుడు ఏఘన ఆహారము తీసుకోలేకపోవడమే ప్రమాదమునకుకారణము. జ్వరపువిషముచే నిర్బలమైన నరస్నాయువులకు తిరిగి శక్తినిచేకూర్చుటకు పుష్టికరఆహారము అత్యావశ్యకము- ఆహారము అగత్యమైనప్పుడు కడుపు బలహీనముగానుండుటచే ఆహారముజీర్ణమవదు.

ఇట్టి స్థితిలో డాక్టర్లు హార్లిక్సు సిఫారసు చేయుదురు ఇది పాలదకుకంటె పుష్టినిచ్చునది జీర్ణశక్తిక ఏలాటిహాని కలుగచేయక సులభముగ జీర్ణమై నరస్నాయువులకు పూర్వపు పుష్టి కలుగజేయును తేర్గపికాలములో ఇతరోగా సులభముగ రక్షించును

మలేరియాప్రభావమునుండి తప్పించుకొన్న వేలకొలదిజనులు హార్లిక్సుసేవనచే స్వల్పకాలములోనే దేహదారుఢ్యమును పొందియున్నారు అన్ని పెద్ద అస్పత్రులలోను జ్వరబాధితులకు హార్లిక్సును ఇచ్చు ఏర్పాటు చేసినారు.

విద్యార్థులఅల్లరి గవర్నరుగారి నిర్ణయము

అనేక విద్యాపీఠములలో విద్యార్థులకల్లోలము ఎక్కువగానుండుటవల్ల సంయుక్తరాష్ట్రపు గవర్నరు అగు సర్ మారిస్ హాలెట్ గారు ౯-౧౨-౪౦ నాడు జరుగగలవిద్యాపీఠపట్ట ప్రధానసభకు పోరట స్నాతకోపన్యాసమీయవలసిన సర్ జె యస్ బాజ్ పాయ్ గారుకూడ సభకుపోరట.





హిందూనాయకులు ఇత్తెహాదుతో ఏకీభవించుట

ఇత్తెహాదుకంటే ఒకఆకుఎక్కువచదివినారు

హైదరాబాదు దక్కను బహిమన్ ౨

ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంఘమువారు ౬ దినాలురాత్రులుగ్లంతా మేలుకొని తలుపులు బంధించుకొనిరహస్య సమావేశముచేసి తేల్చినదేమంటే శాశ్వతముగా మంత్రు లెవ్వరున్నూ ౫ ఏండ్లకంటేఎక్కువకాలముండకూడదు. ఇహునేః ఈ తీర్మానము వారు తేసువత్సరం బహిరంగసభలోగావించిన తీర్మానమునకు అనుబంధమే మో దానివివరాలుగతసంచికలో ఇయ్యబడినవి ఇత్తెహాదువారితీర్మానాన్ని హిందూనాయకులుకొందరు బలపరిచినారు. ఎప్పటికిన్ని సంతకాలుపెట్టే యిద్దరు ముగ్గురునాయకులెందుకో ఈతడవ సంతకాలుపెట్టేఅవకాశంకలిగించుకోలేదు. ఇప్పుడు క్రింది 'హిందూ'నాయకులు సంతకాలుచేసిఈ క్రిందిప్రకటనకావించినారు. సంతకాలు చేసిన నాయకులు.

౧. కాశీనాథరావు వైద్యగారు
౨. వినాయకరావు బ్యారిస్టరు
౩. జనార్ధనరావుదేశాయి
౪. లక్ష్మీనివాసగనేరివాల్ గారు
౫. బూర్గుల రామకృష్ణారావుగారు
౬. జి. రామాచారిగారు

ఇకవారిచ్చినప్రకటనాభిప్రాయ మెట్టిదనగా - "మేముశ్రద్ధగా ఇత్తెహాదుల్ ముస్లిమీనువారి ౨౭ వ తేదినాటి అసాధారణసభాతీర్మానాన్ని చదువుకొన్నాం మాకునూ వారికినికొన్నియితరవిషయాలలో అభిప్రాయభేదాలున్ననూ ఈతీర్మానము లో మంత్రులఉద్యోగకాలం పొడిగించకూడదనే మూలసిద్ధాంతమేదైతే యీతీర్మానంలో ఇమిడియుందో దాన్ని మేము ఒలపూర్వకంగా మన్నించుచున్నాము మేమింకాఒకఅడుగుముందుకే వేస్తూ ఏమంటున్నామనగా ఈమూలసిద్ధాంతము ను నిజాంప్రభుత్వంలోని అన్నికచేరీలను ఉన్నతఉద్యోగాలకును వర్తింపజేయవలెను ప్రతిఉద్యోగికిన్నీ నాకాలంపొడిగించవయ్యాఅని అడుక్కోవడం గట్టిపడి పోయిన అచారమైపోయింది అడిగినవెంటనేఅతనికిదొరికేదికూడసహజమైపోయింది. ఈఅచారముఖండించుటకుయోగ్యమైయున్నది-ఇకముందుఎవకరిన్ని ఉద్యోగకాలము పొడిగింపుచేయకూడదు.

తమపభువుతమరాష్ట్రాన్ని సేవించుకొనుటకును లక్షలకు బాబేహుకుమతులో మంత్రులనుగా చేయు అలోచనను మేము స్వాగత మిచ్చుచున్నాము- అయితేఅట్టిమంత్రులను నియమించుటలో ప్రజావిశ్వాసముకలిగిన ప్రజాసేవజేయు వారినేనియమించవలెను- ఈసంస్థానములోని అన్ని తెగలకు ప్రతినిధులైన వారిని నియమించితే మంచిఫలితము ... సంభవించుచున్న పెద్దకాలములో జీవించుచున్నాము- అట్టిదానినిఅరికట్టవలెనంటే ఉభయ వర్గాలకును సమ్మతిమైన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయువలెను-

నిజాంకాలేజి ఉత్సవము

బెగంసీలోఫర్ రాణీగారు బహుమతులిచ్చుట

హైదరాబాదు (దక్కను) బహిమన్ ౨

నిజాంకాలేజియొక్క వార్షికోత్సవం గతవారము జరిగెను. నవాబ్ మొహజ్జంజా బహద్దరుగారు అధ్యక్షతవహించిరి శ్రీసీలోఫర్ రాణీగారు బహుమాన ప్రదానంచేసిరి

క్రామేడ్ సంఘము

హైదరాబాదు (దక్కను), బహిమన్ ౨

ఈసంఘముయొక్క రెండవ వార్షికోత్సవము ౧౩డిసంబరునాడుజరుగును దానిఅధ్యక్షతను శ్రీ బాంబేక్రానికల్ సంపాదకులు అంగీకరించినారు

సొమ్ముల దొంగ

హైదరాబాదు (దక్కను) బహిమన్ ౧

సికింద్రాబాదులో తారాచందు అనువతని దుకాణంలో ౧౫౦౦౦ విలువగల నగలుదొంగతనమైయుండెను ఇప్పుడు ప్రకాశరెడ్డి అనువాడు షేశేదొంగతనంలో పట్టుపడినాడు అతనియింటిశోధించగా తారాచందు సొత్తులుకూడా కొన్నిదొరికెను.

నవాబు దగా

హైదరాబాదు (దక్కను) బహిమన్ ౧

బంగారినిచెప్పి సీసముకడ్డీల సీలుపెట్టెను పట్టాలోమార్చి మాదునగరాలను మోసంచేసిన ఘనఅచర్యలు ఇంకా బయటపడుచున్నవి - హైద్రాబాదులో ఉస్మానుగంజిలో జగదీశుఅనువతనివద్ద రాళ్లు పెట్టెలోపెట్టి యిచ్చి ౨౫౦౦ రూ॥ లాక్కొని పోయినారు.

సీ. ఆర్. రెడ్డిగారి షష్టిపూర్తి

డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు షష్టిపూర్తిమహోత్సవమును వాల్తేరులో చేయుచున్నారు. మద్రాసుగవర్నరుగారు డాక్టరురెడ్డిగారిశిలావిగ్రహముయొక్క ప్రదర్శనోత్సవమును ౧౦ డిసెంబరునాడు చేయుచున్నారు అదే దినము సర్ సి.వి. రామన్ గారిఅధ్యక్షతలో అభినందనసభయున్నూ విందున్నూ జరుగును ఇంతవరకు షష్టిపూర్తికై డాక్టరురెడ్డిగారి అభిమానులు ౧౪౬౨ రూపాయలవిరాళముల నిచ్చినారు ఈవారములోని ముఖ్యమగు చందాలలో శ్రీ బాలపట్టాభిరామారెడ్డిగారి ౧౦౦౦ రూ॥ బెజవాడ చంద్రశేఖరరెడ్డిగారి ౨౦౦ రూ॥ ముఖ్యమైనవి

బ్రిటనుయుద్ధవ్యయము

బ్రిటను ఇపుడు యుద్ధమునకై రోజు ౧కి ౧౨౭౬౦౦౦పౌనులు(అనగా ౧౩ కోట్ల ఇంల క్షలకద్దారు రూపాయలు) ఖర్చుచేయుచున్నది నవంబరు౩౦ వతేదితో అంతమైనవారంలో సేనలకు కావలసిన సామగ్రులసముపార్జనకై ౯౦౧౩౪౦౦౦ పౌనుఖర్చు అయ్యెను అంతకుపూర్వ వారంలో ౯౨౩౫౦౦౦ పౌనులు ఖర్చయ్యెను

...రల సావర్కరుగారి అధ్యక్షత

... (నాలుగవసారి) హిందూ మహాసభకు వి.డి. సావర్కరు గారే అధ్యక్షులుగా ఎన్నుకొనబడినట్లు అఖిలభారత హిందూమహాసభ ప్రధానకార్యదర్శి ప్రకటించినారు.

గ్రంథ నిషేధము

మద్రాసు రాజధానిలో రాముడూ ఆగ్ర కంపెనీ వారిచే ముద్రింపబడిన హిట్లరుజీవితం రెసిడెన్సీవారిచే నిషేధింపబడినది.

యుద్ధకాలపు కలిచర్యలు

దేశరక్షణ నియమావళిప్రయోగము

బర్మారాష్ట్రప్రధాననగరమైనరంగూనులో 'స్వతంత్రం'అను అరవపత్రిక సంపాదకులైన సుందరముగారు నవంబరు ౨౯ వతేదిన అరెస్టుచేయబడిరి. ౩౦౦ యా బర్మానా, కోరుసమాప్తవరకు జైలును వారికిఇదింవిరి అరెస్టుజేయుటకు కారణము, వారితమపత్రికలో నాజీలు బ్రిటిషువారి ౧౦౫౫ విమానాలు నాశనముజేసినువార్తను ప్రజాబాహుళ్యమును భయభ్రాంతుల జేయు విధంగా ప్రకటించుటయని పోలీసులు నేరము మోపియుండిరి

అఖిలభారత కాంగ్రెసు సోషలిస్టుపార్టీ ప్రధానకార్యదర్శియైన జయప్రకాశ నారాయణుగారు నవంబరు ౨౫ వతేదీఉదయము హాజరీబాగ్ జైలునుండి విడుదలజేయుబడిరి వారిశిక్షాకాలము పూర్తియైనది

ఆర్-యస్ పండిత్ గారు అలహాబాదులో ఆనందభవనమున నవంబరు ౨౯ వతేదిన అరెస్టుచేయబడిరి కొద్దిరోజులక్రిందటఅ-హాబాదులోజేసిన ఉపన్యాసమునకై అరెస్టుజేయబడిరి

విద్యార్థులకు మోటారు కారుల నిషేధము

లాహోరుప్రభుత్వకళాశాలకుపోయెడు విద్యార్థులు మోటారుకారులలోగాని, మోటారు సైకిళ్లపైగాని కళాశాలలోకిరాకూడదని ఆకళాశాల ప్రిన్సిపాలుగారొక అజ్ఞను గావించినారు- ఉపాధ్యాయులకు మాత్రము ఈనిషిధములేదు- ఈకళాశాలలో ఎక్కువమంది ధనవంతుల విద్యార్థులు చదువుచున్నారు- వారలు ఇట్టి సుఖజీవనమునకు మరిగినందువల్ల కళాశాల ఒకక్లబ్ అయినది- అందుచేతధనవంతులపుత్రులు సామాన్యజీవనమున కలవాటుపడుటకై ప్రిన్సిపాల్ గారు క్రొత్తఆజ్ఞను చేసినారు- దీనివల్ల ఇంకొకలాభ మేమనగా సామాన్యంగా సైకిళ్లపైవచ్చు విద్యార్థులవేసులకుతామితక్కువారమేఅను నిరుత్సాహభావముతోలగిఉత్సాహము రాగలదు- ఈఉత్సాహముఅందరికిరిచేరక, దుస్తులను నిర్ణయించిన తర్వాత ఇంకను హెచ్చుగలదు

విదేశపు చదువు చాలించుకొనుటకు సిద్ధమా?

విద్యార్థులకు గాంధిమహాత్ముని సలహా

నవంబరు 27వ తేదిన గాంధిమహాత్ముడు విద్యార్థుల నుద్దేశించి ఈ ప్రకటన గావించినారు.

ఇండియాదేశములో విద్యార్థులసమస్యలను గురించి నేను తెలిపిన అభిప్రాయములను కొన్ని పత్రికలలో కొన్ని వాక్యములను ప్రకటించిరని నాకు తెలిసినది, వాటినన్నిటిని నేను చదవలేదు ఈమధ్య నేను శారీరిక మానసిక శక్తులనన్నిటిని ఏకాగ్రపరచి నియోగించవలసివచ్చెను అందువల్ల నేనిప్పుడు వీలైనంతవరకు చాలతక్కువగా శక్తినివ్యయము చేయుటకు గట్టిప్రయత్నము చేయుచున్నాను. విద్యార్థులసమస్యనుగురించి నా అభిప్రాయములో ఏవిధమైనమార్పుగలదు అవిసుస్థిరమైన అభిప్రాయములు

ఇండియాలో విద్యార్థులు పాఠశాలలలోను కళాశాలలలోను చదువుపూర్తిగా మానివేయుట కునిశ్చయించిన తప్ప, అనగా వారికి ఏమవుచువుండవలెనన్న ఉద్దేశ్యమున్నంతకాలము వారికిఏటువంటిఅన్యాయముజరిగినను వారువిద్యాశాలలలోనుంచిపోయి ఎంతమాత్రము సమ్మెకట్టుకట్టగూడదు

మనదేశముస్వతంత్రదేశముకాదు. విదేశీయులిపుడు మనదేశమును పరిపాలించుచున్నారు దేశములో అన్నివిద్యాలయములు వారిఅధికారాలకులోబడివున్నవి. దేశానికిస్వాతంత్ర్యమును సముపార్జించుటకొరకే కాంగ్రెసువారిపుడు గట్టిప్రయత్నముచేయుచున్నారు. సంస్థానముచేయుచున్న జాతివారే విద్యావిధానమునుకూడ నిర్ణయించినారు కనుక యీవిద్యాలయాలలో విద్యనభ్యసించవలెనని కోరుబాలురున్నూ, బాలికలునూ, యువకులున్ను యువతులున్ను తమస్వాతంత్ర్యాశయమును అణచివేసుకొనక తప్పదు పాలకులునిర్ణయించిననిబంధనలకు పూర్తిగాబద్ధులుకావలెను.

ఒకపాఠశాల ప్రధానోపాధ్యాయుడుగాని, ఒకకళాశాల ప్రిన్సిపాలుగాని అంగీకరించతేతప్ప వాటిలోచదివేవిద్యార్థులు రాజకీయకారణాలచే వాటిలోనుంచివెళ్లిపోయి సమ్మెలనుకట్టకూడదు. విద్యాలయములలో పాఠాలుజరిగేకాలములో తప్పతక్కినకాలాలలో విద్యార్థులు సభలనుచేయవచ్చును, ఊరేగింపులనుజరుపవచ్చును, జాతీయసమస్యనుగురించి తమఅభిప్రాయాలను వెల్లడించవచ్చును. సభలలోను ఊరేగింపులలోను శాంతక్రమాలకులేశమైనను భంగముకలుగగూడదు అహింసాసిద్ధాంతానికి విరుద్ధమైన మాటలు పనులు బొత్తిగాపనికిరావు

సత్యాగ్రహము చేయదలచినవారికి సలహా

విద్యార్థులలో యెవరైన నా నాయకత్వముక్రింద సత్యాగ్రహము చేయదలచినట్లయితే వారు మొదట చదువుమానివేయవలెను. వ్యష్టిసత్యాగ్రహములో పాల్గొనగోరువారికి నేనువిధించిన నియమాలనన్నిటిని వారుసరిగా నెరవేర్చవలెను ముందుగా నా అనుమతిపొందకుండ యెవరున్ను యెక్కడను సత్యాగ్రహము చేయకూడదు

చాలమంది విద్యార్థులు నాకు లేఖలువ్రాయుచున్నారు వాటినిబట్టిచూడగా నా నాయకత్వమునందు వారికి లేశమైనను నమ్మకములేనట్లు నాకుస్పష్టమైనది, వారుదేశములో నిర్మాణకార్యక్రమమును కొనసాగించుట విద్యార్థులకిష్టములేదు దానిమీద వారికి విశ్వాసములేదు- వారిప్పుడు తమబాధ్యతను గుర్తించుటలేదు- తమయిష్టప్రకారము సమ్మెలనుకట్టుచున్నారు ఊరేగింపులుజరుపుచున్నారు వీటివల్లవారికి శక్తిదుర్వ్యయముకావడంతప్ప మరేవిధమైనలాభము కలుగదు- లాభము కలుగకపోవడమేకాకుండ దేశములో జాతీయోద్యమమును కొనసాగించేవారికి గొప్పఆటంకముకూడ కలుగుచున్నది.

ఇప్పుడు దేశంలోకాంగ్రెసువారందరు అత్యధికమైన విధేయతతో పనిచేయుచుండుటవల్ల, ఆత్యధికమైనసంతృప్తి అస్పష్టముకూడనుకలిగినవి. వారట్లువర్తింతురని నేననుకోలేదు తీరాసమయానికి విద్యార్థులు తమనిధిని నెరవేర్చలేక పోయిరను అపఖ్యాతికి భారతీయవిద్యార్థులు గురికాగూడదు వారుకట్టుబాటులేకుండాను, చాగాతీలోచించకుండాను సమ్మెకట్టులను, ఊరేగింపులను జరుపుటమాని అధికమైన మనోవాక్యమును, విధేయతను, ధైర్యమును, త్యాగమును చూపించవలెనని నేనువిద్యార్థులకు మరలమరల చెప్పుచున్నాను.

దేశములోవున్న 35 కోట్ల ప్రజలతోను పోల్చిచూచినచో వ్యష్టిసత్యాగ్రహము చేయువారిసంఖ్య మిక్కిలితక్కువగానేవుండును నిర్మాణకార్యక్రమము చేయగోరువారు ముందుగా నా అనుమతిని పొందనక్కరలేదు దేశీయులందరు నిర్మాణకార్యక్రమమును కొనసాగించవచ్చును, ముఖ్యముగా కొనసాగించవలెను. నిర్మాణకార్యక్రమము జరుగకపోయినచో సత్యాగ్రహముజరుగుట వ్యర్థమేకనుక స్వరాజ్యసాధనమునకు ముఖ్యాంగము నిర్మాణకార్యక్రమమే”



చైనాయుద్ధము

రుమేనియా

రుమేనియాలో అనేకపూర్వమంత్రుల హత్య జరిగినట్లువినిపించెను యివినాశి చేపురిగొలపబడినట్లును, ఈవిల్లరుల సాయముతో జర్మనులు రుమేనియాను పూర్తిగా తమఅధికారముక్రిందికి తేదలచుచున్నట్లును, కొందరనుచున్నారు ఇదే సాయముతో హంగరీ రుమేనియానుండి మిగిలిన ట్రాన్సిల్వేనియానుకూడ లాగుకొనుటకు యత్నిచున్నది అంటోనెస్కూగారిప్రభుత్వము హంతకులను పట్టిశిక్షించజాలకున్నట్లును రుమేనియాసేనల నాయకులు ప్రభుత్వానికి లోబడెదమని చెప్పినట్లుగ

స్పెయిను

స్పెయిను బ్రిటనుల ఒకఆర్థికఒడంబడిక కుదిరినది దానిపై ఉభయదేశ ప్రభుత్వాలప్రతినిధులు డిసెంబరు 2వతేదిన సంతకాలుచేసిరి, ఫ్రాన్సులో జర్మనుసేనలకు పోరికీ ఉన్నందువల్ల ఆసేనలవారలు ఫ్రాన్సు నాశనకొనియున్న స్పెయినురాజ్యపుఊళ్లలో ప్రవేశించి అక్కడప్రజలిచ్చు ధరలకంటె ఎక్కువధరలిచ్చి స్పెయినువారలకులేకుండా పదార్థాలను కొనివేయుచున్నారు

చైనాలోయుద్ధము

యాంగ్జినదీ ప్రాంతంలోనుండి హాంకౌకులో వున్నజపాను సేనలమీగాకి దెబ్బలు వేయుచున్న చైనీయసేనలను, ఇచాంగ్ చుట్టునున్న చిన్నకొండలపైనుండు చైనీయసేనలను తరిమి వెయుటకై జపానుసేనలు గెరిల్లాలక్రింద క్రొత్తపోరాటం ప్రారంభించినవి -ఈ పోరాటంలో హాంకౌకు వాయువ్యదిశన హూపేరాష్ట్రంలో చైనీయసేనలకు గొప్పవిజయముకలిగినది

యుగోస్లావియా

యుగోస్లావియా జర్మని, ఇటలీ, జపానుల ఒడంబడికలో చేరినందువల్ల జర్మనీవారు యుగోస్లావియాలో గందరగోళములేపి ఆదేశాన్నిపట్టుకొనచూచుచున్నారు.

బ్రిటనుపై జర్మనువిమానాలు

బ్రిటనుపై జర్మనువిమానాలు ప్రతిరోజూ పగలు రాత్రి కూడతిరిగి బాంబులు వేయుచునేయున్నవి. నవంబరు 27 రాత్రి లండనుపై తీవ్రమైన దాడిజరిగి చాలయిండ్లుపాడైనవి కొందరుచచ్చిరి కొందరుగాయపడిరి. నవంబరు 30నాడు యింగ్లిషుచానల్‌లో ఉంపున రెండు బ్రిటిషుఓడలపైకజర్మనువిమానాలువచ్చి బాంబులువేసెనుగాని నష్టంకలగలేదు. ఆనాటిరాత్రి సౌత్‌హాంప్టను ఆనేపట్టణమన్యభాగంలో దుకాణాలు, ఇండ్లు అపరిమితంగాజర్మను బాంబులకు గురియై పాడయ్యేను. వీధులు ఉపయోగించరానివైనవి అనేకులుచచ్చిరి ఇంకనుచాలమంది గాయపడిరి ఈరోజు మొత్తం 7జర్మనువిమానాలు, రెండుబ్రిటిషువిమానాలు కూల్చబడినవి. డిసెంబరు 1వ తేదిన రాత్రి జర్మనువిమానాలు బ్రిటిషువారివిక్రిందకూల్చబడినవి డిసెంబరు 1వతేదిరాత్రి దక్షిణయింగ్లండులో ఎక్కువనష్టముకలిగించబడెను డిసెంబరు 2వతేదిన రెండు జర్మనువిమానాలు కూల్చబడెను బ్రిటిషువారికినష్టంలేదు-

ప్రకటన

ఇందుమూలముగా సర్వజనులకు తెలియజేయుట ఏమనగా హైద్రాబాదులో మోజంజాహీమార్కెట్టుకు ఎదురుగాయున్న నెం 3989 ర్ గల హార్డ్వేర్ పెయింటింగ్ కలర్సు దుకాణము మ్యాకం లక్ష్మయ్య అను నాపేర యుండెను. ఈదుకాణముయొక్క వ్యవహారములన్నియు, సికింద్రాబాదు ఘాస్‌మండి వాస్తవ్యులైన యస్. నారాయణరావుగారు చేయుచుండిరి తా 29-11-40 తేదిన నుదహరించబడిన నాదుకాణమును యస్. నారాయణరావుగారికి స్వాధీనముచేసినాను. కనుక యిదిమొదలు జరిగినవియు, జరుగబోవు లావాదేవీలు యస్. నారాయణరావుగారిబాధ్యతకే యుండగలవు నాకేమియు యికముందు యీదుకాణముతో సంబంధముగాని, బాధ్యతగాని యుండదు

ఖాదాలంమండి హైద్రాబాదు 29-11-40	ఇట్లు మ్యాకం లక్ష్మయ్య

రాజకీయ ఖైదీల నిరసనదీక్ష

బెంగాలు ప్రభుత్వప్రకటన

బెంగాలుప్రభుత్వమువారు ప్రెసిడెన్సీజెయిలులో నిరశనదీక్షబూనియున్న రాజకీయఖైదీల సంగతిని నవంబరు 30వ తేదినాటి సాయంకాలపు ప్రకటనలో తెలియజేసినారు పోయినఅక్టోబరు,నవంబరు నెలలలో భారతదేశరక్షణనియమాలలో 26వ నియమముక్రింద ప్రెసిడెన్సీ జెయిలులో విచారణలేకుండ నుంచబడినఖైదీలు తమకు ఇతరఖైదీలకంటె ఎక్కువసౌకర్యము లీయవలెనని ప్రభుత్వమువారినికోరుచు ఆ సౌకర్యాలను తెలిపి వాటినొసగనిచో నిరశనదీక్షబూనగలమని బెదిరించిరి ఖైదీలుకోరిన వాటివిషయమై ప్రభుత్వమువారు నిర్ణయము చేయు పోయిన నవంబరు 27వ తేదిన బెంగాలు అసెంబ్లీసమావేశములో బెంగాలు దేశీయాంగమంత్రిచే తెలియజేయబడినవి ఆదేవిషయమై మరొకప్రకటనలో వివరణచేయగలమని ప్రభుత్వం యిప్పటిప్రకటనలో తెలిపినారు

ప్రభుత్వమువారు నైకోర్కెలనన్నిటిని చాలవరకు అసంతృప్తిపడినారు పైనచెప్పిన ఖైదీలలో 15 మంది నవంబరు 28వ తేదిన నిరశనదీక్షయందేయున్నారు,వారిలో మౌల్వీఅబ్దుల్‌హలీంగారొకరు డాకానేరములకై బందీకృతులైయున్నారు వారుకూడ నవంబరు 28వ తేదిన ఆహారముగొనకుండిరి గాని 29 తేదిన నిరశనదీక్ష విడిచి అప్పటినుండి ఆహారముతీసుకొనుచున్నారు

15 మంది రాజకీయఖైదీల ఆరోగ్యముమంచిగానేయున్నది భయపడవలసిన కారణములేదని ప్రభుత్వమువారు ప్రకటించినారు బొంబాయిప్రెసిడెన్సీ రాజకీయఖైదీకిమాత్రము బలాత్కారముగ ఆహారముపెట్టుచున్నారు జెయిలుడాక్టరులు వారిని జాగ్రత్తగాచూచుచున్నారు

జర్మనీపై బ్రిటిషువిమానాలు

జర్మనీపైనను, జర్మనీఆక్రమణలోనున్న దేశాలపైనను బ్రిటిషువిమానాలు తిరుగుచు జర్మనుపైనికసన్నాహాలకు తీవ్రనష్టములను ప్రతిరోజూ పగలు, రాత్రిళ్ళుకూడ కల్గించుచునేయున్నవి. నవంబరు 27వతేదిరాత్రి కలోనునగరంలో రైల్వేలు, నగులరేవులు బెర్లినులో నౌకానిర్మాణములు ఇంకనుఅనేకవిమానాశ్రయాలు, లోరియంటులో నౌకాశ్రయము బ్రిటిషుబాంబుల దెబ్బలనుభవించినవి. మరునాడు రాత్రివాతావరణం బాగుండనందువల్ల దాడులు చేయబడలేదు డిసెంబరు 1వతేదిరాత్రి లోరియంటు విల్హెల్మ్‌షేవనులో నౌకానిర్మాణములు బాంబులకుగురియైనవి నౌకావిమానాలు

నవంబరు 27వతేదినాడు హాలెండు సముద్రంలో పోవుచుండిన ఒకజర్మను సామగ్రినౌకపై బ్రిటిషువిమానాలనుండి టార్పెడోవేయబడెను- డిసెంబరు 1వతేదినాడు బ్రిటిషుటార్పెడోనౌకలు హాలెండు సముద్రంలో ఒకజర్మనుసామగ్రినౌకపై టార్పెడో వేసెను, ఆజర్మనునౌకవెంటనుండిన యుద్ధనౌకనుండి ప్రేల్చినఫిరంగులచే బ్రిటిషుఓడకు చిన్నదెబ్బతగిలెను- ఉత్తరసముద్రంలో నవంబరు 30వతేదిరాత్రి ఒకజర్మను పహారానౌకను బ్రిటిషు ఓడలు తరిమివేసినవి- “యుత్రడ్”అనే జర్మనుజలాంతర్గామి నష్టమైనదేమోఅని భయంగానున్నది-

ఇంగ్లండుసముద్రంలో బ్రిటిషుఓడలనేకములు జర్మను జలాంతర్గాములను, విమానాలనుండియు టార్పెడోదెబ్బలకు గురియైనట్లు డిసెంబరు 2వతేదివార్తలువచ్చినవి. మొత్తముయిట్టి దెబ్బలుతిన్నవి లెక్కకు 8 గానున్నవి

కాంగ్రెసు ఆందోళన అమెరీగారి అభిప్రాయము

అంతయు కపటవేషమంట

లండను, డిసెంబరు ౧

ఇండియామంత్రి . మెరీగారు న్యూమార్కెటులో ఉపన్యసించుచు నిట్లుచెప్పిరి

"సూయజ్ కాలువకు తూర్పుననున్న బ్రిటిషు సామ్రాజ్యదేశముల ప్రతినిధుల సమావేశము ఢిల్లీలోజరిగినది. తమపరిశ్రమల ఉత్పత్తిని యుద్ధమునిమిత్తము వినియోగించుటకు ఆదేశములో నరించుచున్న గొప్పప్రయత్నమున కీసమావేశము నిదర్శనము. బ్రిటను కినుసన్నల మెలగుచు బ్రిటను అడిగినప్పుడు తమసంపదను యావత్తును సమర్పించ వలసిన అస్వతంత్రరాజ్యములుగా, బ్రిటిషుసామ్రాజ్యదేశములున్నవనియు, వాటిఇష్టమునకు విరుద్ధముగ యుద్ధములోనికి ఈడ్చింపబడినవనియు, హిట్లరు చెప్పుమాటలలో సత్యలేశమైనను లేదు. పెనుకటియుద్ధసమయమున ఈదేశములు బ్రిటనుకు అధీనదేశములై వర్తించెననియు, బ్రిటనుఆజ్ఞప్రకారము వర్తించెననియు చెప్పవచ్చునుగాని ఇప్పుడట్లు చెప్పుటకు వలనుపడదు. బ్రిటనుఆజ్ఞానుసారముగాగాక స్వంతతీర్మానముచే తమ[illegible] తీసుకొనుటకు ఈదేశములలో ఏరెండుమూడు దేశములైనను కలిసి ప్రత్యేకముగా సమావేశమై వాటిసమిష్టిక్షేమమున కవసరమగు కార్యపద్ధతిని నిర్ణయించి అనుసరించుటకును స్వాతంత్ర్యము కలదు. ఢిల్లీలో జరిగినతూర్పురాజ్యాలసమావేశ మీసంగతి విశదము చేయుచున్నది.

ఢిల్లీసమావేశ ప్రాముఖ్యము

బ్రిటిషువారు ఈజిప్టులో కనిసమస్యల నెదుర్కొనుచున్నారు. ఫ్రాన్సు జర్మనీకిలొంగియుండెనిచో, ఈజిప్టులోనున్న బ్రిటిషుసైన్యమునకు ఇంగ్లండునుండి సామానులు మధ్యధరా సముద్రముమీదుగా సూటిమార్గమున పోగలిగియుండెడివి. కాని ఇప్పుడు ఆఫ్రికానుచుట్టుకొని పోవలసియున్నవి. కాని ఇండియా, ఆస్ట్రేలియా మొదలగుతూర్పుదేశములనుండి, హిందూమహాసముద్రముమీదుగా అడ్డులేకుండ సామగ్రులు ఈజిప్టుచేరగలవు. సూయజ్ కాలువకు తూర్పుననున్న ఈదేశములకు ఈజిప్టువిజయము. భద్రతకు సమకూర్చును. ఈజిప్టునుండి ఈదేశములపై సైన్యము మధ్యధరాసముద్రముమీదుగా జర్మనీమీద కండెత్తి యూరోపురాజ్యములకు స్వాతంత్ర్యమిప్పించుటకు వీలుకలుగును. సూయజ్ కాలువకు తూర్పుననున్న బ్రిటిషుసామ్రాజ్యదేశముల వి[illegible] మును [illegible] బ్రిటిషుసామ్రాజ్యముయొక్క [illegible] పాల్గొనదేశముల [illegible] ఈదేశములలో ముడిపదార్థములు విశేషముగా [illegible] గత [illegible] సంవత్సరములలో పారిశ్రామిక [illegible] చాలా హెచ్చినది.

ఇండియా హోదా హెచ్చినది

ఢిల్లీ సమావేశమువల్ల ఇండియాయొక్క రాజ్యాంగములో ఏమిమార్పుకలిగినది, ఇండియాయొక్క రాజకీయ హోదాఏవిధముగా హెచ్చినదని యడుగవచ్చును. స్వపరిపాలనయే ఇండియా రాజకీయాభివృద్ధియొక్క పరమావధియని మేము చెప్పియు అపరమావధినివెంటనే చేరుకొనదగినంతగా భారతీయులభివృద్ధిపొందలేదు. ఆఅభివృద్ధి భారతీయులు తమలోతాము మైత్రి ఏర్పరుచుకొనగల్గుటమీదనే ఆధారపడియున్నదిగాని బ్రిటిషువారిపైఅంతగా ఆధారపడియుండలేదు. ఇతరదేశములతోనుండుసంబంధము విషయమునమాత్రము ఇండియాదేశపుహోదా హెచ్చినదని నిశ్చయముగా చెప్పవచ్చును. ఢిల్లీసమావేశము భారతీయుని అధ్యక్షతను జరిగినది. సమావేశమునకు వచ్చిన ప్రతినిధిదేశములు ఇండియాయొక్క గొప్పహోదాను ఒప్పుకొన్నవి.

అదిగాక ఢిల్లీసమావేశము ఇండియాస్వాతంత్ర్యరక్షణకవసరమగుఏర్పాట్లు గావించుచున్నదనుకొనటవుసవరాదు. ఈయుద్ధావసరములకొరకు విశేషముగ అయుధోత్పత్తికై పారిశ్రామికవృద్ధి ఇండియాలోచేయుచున్న సన్నాహములస్థిరముగ నిలకొనవు. ఆయుధములు తయారుచేయుశక్తియున్ననే ఒకదేశము తనస్వాతంత్ర్యమును తాను సంరక్షించుకొనగలిగియుండును.

ఆందోళన స్వార్థపరులది

ఒకవంక కృత్రిమముగు రాజకీయోద్యమములు అవ్యముగా ఒక్క పార్టీకిమాత్రము లాభకరముగు ప్రయత్నములు సాగింపబడుచున్నను, బ్రిటిషుసామ్రాజ్యములో స్వాతంత్ర్యయుక్తమగు భాగస్వామ్యమును సంపాదించుకొనువిషయమున ఇండియాముందుకడుగిడుచున్నదని నానమ్మకము.

గ్రీసుయుద్ధములో గ్రీసువిజయములు బ్రిటనునకు యుద్ధవిజయావకాశము కలుగజేసినవి. జర్మనీ పురికొల్పుటవల్లనే ఇటలీ, గ్రీసుపై యుద్ధమునకు

భావిభారత చక్రవర్తి యెవరు

గోష్ఠి సమావేశమున చర్చ

బెజవాడ ౧౫-౧౧-౪౦

"భావిభారతచక్రవర్తియెవరు?" అనేవిషయమై ౧౦-౧౧-౪౦ తేదీనయిన్నాట శ్రీ కొత్తా మా[illegible]రావు హాలులోజరిగిన గోష్ఠి సమావేశమునకొరకు అధ్యక్షులు బ్రహ్మశ్రీ గుమ్మడివల్లి [illegible] సుబ్బారావు గారొక వ్యాసమును జదివిరి. ఈసమావేశమునకు గోష్ఠివిచారణకర్త వేదాంత లక్ష్మీకాంతశాస్త్రిగారు అధ్యక్షత వహించిరి.

వ్యాసకర్త మహాత్మ గాంధిగారు ది ౧౬-౧౧-౪౦ తేదీన తమ'హరిజన' పత్రికలో 'హైదరాబాదు' అనేశీర్షికక్రింద, కొన్నికొన్ని సంగతులను ఖండించి శ్రీ నైజామ్ప్రభువుభావిభారతచక్రవర్తిగూడాకావచ్చునని వ్రాసినయంశమును తీవ్రముగఖండించిరి. ఈయుద్ధమధ్యమున, హిందూనాయకులెవ్వరితోను సంప్రదించకయే శ్రీగాంధిమహాత్ముడిట్లు అభిప్రాయమిచ్చుటకు ఆశ్చర్యపడిరి. ప్రస్తుత హైదరాబాదులోని హైందవప్రజపడుచున్న యిక్కట్లులను గుర్తించకయే నైజామ్ ప్రభుత్వమును బలపరచవలెనని సుబ్బారావుగారు సభకు తెలిపిరి. గాంధిగారు ఆసంగతిని గ్రహించనందున సిద్ధపడవలెనని సుబ్బారావుగారు అధ్యక్షులకు హెచ్చరించిరి.

పాకిస్థాన్ ఉద్యమరహస్యము

పాకిస్థాన్ ఉద్యమము మనము నామ్యదేశమునకు [illegible] గుర్తించబడదు. ప్రస్తుతమున్నఇండియాను (౧) పంజాబ్ సింధు, కాశ్మీరము, ఢిల్లీవరకు పాకిస్థాన

గియుండును. గ్రీసులోను, గ్రీసుసంబంధించినద్వీపములలోను బ్రిటిషువారు విమానాశ్రయములను ఏర్పరుచుకొనుటవల్ల ఇటలీపై విజృంభించుటకు అవకాశముకలిగినది. ఈజిప్టులో ఇటాలీయులపజయమంది బ్రిటిషువారు విజయముపొందువరకు గ్రీసు నిలువబడగలుగుచో, యుద్ధములో గెలుపు బ్రిటనుదేయని నిస్సంశయముగా చెప్పవచ్చును. అప్పుడు జర్మనీ మధ్యధరాసముద్రముమీదుగాకుండ ఈజిప్టునుండి సైన్యములు పంపగలుగును. ఈజిప్టునుండి జర్మనీపై దండెత్తి జర్మనీనిహతము చేయుటకు నిలుకలుగును. ఫ్రాన్సుమీదుగా జర్మనీదుర్గపంక్తులనుదాటి జర్మనీలో ప్రవేశించుటకష్టముగాని ఇటువైపునుండి జర్మనీప్రవేశించుట చాలసులభము.

—

ము, (౨) బెంగాల్, అస్సాముకొంతవరకు ఒరిస్సాకలిసి వంగస్థానము, (౩) హైదరాబాదు, ఆంధ్రదేశములనుకలిసి, ఉస్మానిస్థానము, (౪) ఉత్తరమునహిందూస్థానము, [౫] దక్షిణాదిమద్రాసు రాష్ట్రము—ఐదురాష్ట్రములుగ విభజించి యీయైదురాష్ట్రములు మహమ్మదీయరాష్ట్రములుగాచేసి తదుపరి భారతీయ హైందవులను రూపుగచుటయును, క్రమక్రమముగా హైందవులను నిర్మూలించుటయును, దాక్షిణాత్యులను అంగ్లేయులతో పాకిస్థానముద్దేశింపబడినదని ఇటీవలజరిగిన మోస్లెము ప్రపంచము తెలుపుచున్నదని భావార్థమును అంగీకరించుచు గోష్ఠివారు ఈయుద్యమమును ప్రతిఘటించకతప్పదనిరి.

దరిమిలా అంశముగ శ్రీ సుబ్బారావుగారు రెండుమాటలుచెప్పిరి [౧] కొన్నికొన్నిమార్పులతో ప్రస్తుతబ్రిటిష్ సంబంధమేయుంకను కొంతకాలము ఇండియాకును, ప్రపంచమునకు ఉపకరించవచ్చును, అట్టితరి శ్రీజార్జివంశీయులను మనమిప్పుడే నిరాకరించుట న్యాయముకాదు. [౨] ఇటులగాక భారతీయులేతమరాజ్యాంగమునింతలో నిర్ణయించుకొనవలసివచ్చునో, ప్రస్తుతము భారతదేశము ప్రజాస్వామ్యము నారాధించునుగాని చక్రవర్తిత్వమునంగీకరింపజాలదు. "ఇందుకు మనయువకులపాశ్చాత్యగ్రంథపఠనమొక్కటేకాదు. భారతభూమిలో చిరకాలముగ, మనహిందువుల పాలన వంగరు, రెడ్లను గ్రామములకూటమినుండి యేటటరెన్నికలు జరుగుచుండెను. భారతావనియంతలో రెడ్లను రాజులనేర్పరచి, వారిలోనుండియేటటరెన్నికలుజరుపుట న్యాయము, అవసరము.

అధ్యక్షులు శ్రీ సుబ్బారావుగారి భావములతో సంపూర్ణముగఏకీభవించి, ఆంధ్రరత్న గోష్ఠివారుతమశక్తిబలముచే ఆంధ్రావనిని, భరతఖండమును, యావద్భూమిని ఉద్ధరింగదుగాకయని కోరిరి.

నిర్ణయములు

సభవారీక్రిందినిర్ణయముల నామోదించిరి

భావిభారతచక్రవర్తిత్వమునుగూర్చి శ్రీ గాంధి మహాత్ముడు ది ౧౬-౧౧-౪౦ తేదీ "హరిజన" పత్రికలో వ్రాసినవ్యాసమును ప్రచురించి, ఆదానిపై శ్రీయుత వి. డి. సవర్కారుగారిచ్చిన ప్రత్యుత్తరమును బహిరంగపరచనందుకు ఎసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియావారి చర్యను యీసభవారు నిరసించుచున్నారు. శ్రీ సవర్కారుగారి వ్యాసమునకనీసము మనఆంధ్రదేశీయపత్రికలైనను ప్రచురించవలెననియు సభవారుకోరుచున్నారు.

ఈసందర్భమునమన నిజఆంధ్రావసరములపట్ల యీ అసోసియేటెడ్ ప్రెసువారుచూపుచున్న నిరాదరణను యీసభవారు నిరసించుచున్నారు.

ది ౧౬-౧౧-౪౦ తేదీ "హరిజన" పత్రికలో శ్రీ గాంధిమహాత్ముని వ్యాసమునుగుర్తించి యిందుకుసంబంధించిన ఆంధ్ర, కర్ణాటక, బరారు, రాష్ట్రీయ హిందూనాయకులతో సంప్రదించకయే, నవాబ్ బహద్దర్ యార్జంగుగారికి మీరొసంగినసలహాను యీసభవారు తీవ్రముగఖండించుచు, ఆంధ్రహైందవులుయితరులతోకలిసి యీపన్నాగమునుప్రతిఘటించవలసినదిగ యీసభవారు తీర్మానించుచున్నారు.

—

సి. రాజగోపాలాచారిగారి విచారణ

మేజిస్ట్రేటుగారు భగవద్గీతశ్లోకము నుదహరించుట

మదరాసు, డిశంబరు 3

మదరాసు చీఫ్ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు ఆ బ్బాస్అలీగారి సమక్షంలో శ్రీ సి. రాజగోపాలాచారిగారు భారతరక్షణనియమావళి క్రింద నేరము చేసినట్లు ఛార్జిచేయబడిన సందర్భమున జరిగిన విచారణ రసవంతముగనుండెను.

రాజగోపాలాచారిగారి వాఙ్మూలము స్టేటుమెంటు సాక్షులవిచారణ తర్వాత

రాజగోపాలాచారిగారు కోర్టువారడిగిన విూదట ఈక్రిందివాఙ్మూలమునిచ్చిరి.—

"భారతశాసనసభవారిని సంప్రదించకుండ బ్రిటిష్ప్రభుత్వము భారతదేశమును యుద్ధములో నికిబలవంతముగదింపినది. యుద్ధకారణములు, ఆశయములమాట అట్లుండ అంతకంటెతక్కువ జనసంఖ్యగలదేశములను, బానిసగారక్షణసన్నాహములు గావింపకొన్న దేశములను తటస్థముగనుండనిర్ణయించుకొను నవకాశము నిచ్చియున్నారు. గర్వోకటోబరులో మదరాసు రాజధానిశాసనసభానాయకునిగా భారతదేశయుద్ధములో తటస్థముగనుండు హక్కునుకోరు మ నేను తెచ్చినతీర్మానము ౧౫౧-౬౩ వోట్లవాతో నెగ్గెను. అప్రకారము నేను విన్నవించుచున్నందులకే ప్రస్తుతము ప్రభుత్వమువారి ప్రోద్బలమున విచారింపబడుచున్నాను. శాసనసభవారు నిస్సందేహముగనిచ్చినవనిర్ణయమునిర్లక్ష్యముచేయబడెను. అట్టియెడ ప్రస్తుతము నేను సత్యాగ్రహముచేయుటలో శాసనసభానాయకునిగనే నానైతికవిధినిమాత్రమే నెరవేర్చినవాడనగుచున్నాడ

యుద్ధనిధివిరాళములు సన్నాహములు స్వచ్ఛందముగనున్నవని తెలుపువంతవరకును మాటలతోగాని, వ్రాతలతోగాని, నేను తెలిపినట్టుల ప్రజలకువిన్నవించుట నాకేగాక ప్రతిపౌరునికిగూడ, విధియనితలచుచున్నాను. అదియొకహక్కుమాత్రమేగాక, అట్టివిన్నపముచేయుట శాస్త్రవిరుద్ధముగాదనియు దెలుపుచున్నాను, లేనిచో అట్టిప్రచారమునికట్టబడినచో స్వచ్ఛందమని చెప్పకొనువిషయము వట్టిమోసముగానిలదు,

తరువాత మేజిస్ట్రేటుగారు నేరమును వివరించి మేజిస్ట్రేటు గారు: మీరు నేరమునొప్పుకొందురాయనిఆచారిగారినడిగిరి

శ్రీ రాజగోపాలాచారి: నేను నేరముచేసితినని ఒప్పుకొనుచున్నాను

ప్ర:—మీకురక్తపుపోటు తక్కువగ నుండుగదా?

స:—అవిషయము సరకుగొన నవసరములేదు?

మేజిస్ట్రేటు తీర్పు

మేజిస్ట్రేటుగారీక్రింది తీర్పునిచ్చిరి మద్రాసు ప్రభుత్వపూర్వప్రధాని అయిచినేరస్థుడు, ౪౪(౩), భారతరక్షణనిబంధనల క్రింద శిక్షార్హములు గలజాబులను వ్రాసియుండెనని నేరము రుజువయ్యెను. ఇందులో ముద్రాసు మేయరును, వార్ రిక్రూయిటింగ్ కమిటీ సెక్రటరీయు అయిన వారు దేక్గారొకరు ఇట్టిజాబులనే మరికొందరకు అయనవ్రాసియుండెను. ఈసందర్భమున ప్రాసిక్యూషను తరఫున ముగ్గురు సాక్షులు విచారింపబడినారు. అందుమొదటిసాక్షి మద్రాసు మేయరుగారి పర్సనల్ క్లార్కు. ఆయన మేయరుకువచ్చిన జాబును పోలీసులకిచ్చెను. అది ఎక్జిబిటుగా దాఖలుచేయబడెను. రెండవసాక్షి పోలీసుఇన్స్పెక్టరు. పోలీసు కమిషనరుకువచ్చినవుత్తరము దానిలోని కాగితాలతో సహా తాను మోపుచేసినననియు, పుచ్చుకొంటిననియు, మేయరు ఆఫీసునకుపోయి ఆయనకువ్రాయబడిన జాబును తెచ్చితినినియు ఆయన తెలుపుచున్నాడు ఎక్జిబిటు ఎ ఎక్జిబిటు ఎ (౧) అవిశయములు తెలుపుచున్నవి. మూడవసాక్షి గవర్నమెంటు ... నేరస్థుడు నేరముచేసినాడని నిర్ణయించుచు నేను ఒకయేడాది విడిఖైదు (శిక్షను) విధించుచున్నాను "ఎ" క్లాసుకు సిఫారసు చేయుచున్నాను

ఈ శిక్షను విధించుటలో నా ఉద్యోగధర్మమునునిర్వర్తించినవాడనగుచున్నాను. ఈసందర్భమున, శ్రీ సి. రాజగోపాలాచారిగారు చదువునటువంటి భగవద్గీతనే తాముపచరించుచున్నాను అందు శ్లో॥ కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన, మాకర్మఫలహేతుర్భూః మాతే సంగోస్త్వకర్మణి" అనుశ్లోకము చదివిరి. తమకన్న రాజగోపాలాచారిగారే ఈవిషయమున హెచ్చు ఆనందిం

జగన్నాథ పండితరాయల వర్ధంతి

విజయవాడలో సభ

బెజవాడ డిసంబరు౧

శ్రీజగన్నాథ పండితరాయల వర్ధంత్యుత్సవము లు శ్రీతిరుమల శ్రీనివాసత్రిలింగ మహావిద్యాపీఠమువారి ప్రోత్సాహమున విజయవాడలో జరుపబడియె. సర్వతంత్ర స్వతంత్ర పండిత రాజరాజేశ్వరశాస్త్రిగా రధ్యక్షత వహించిరి

ఆస్తికులు జగన్నాథ పండితరాయలను గురించి ప్రశంసించుచు నిట్లు పల్కిరి. జగన్నాథ పండితరాయలు సర్వజ్ఞుడు, మహాతపస్వి అతడు రచించిన రసగంగాధరమనునలంకారశాస్త్రగ్రంధము భారతదేశమునందంతటను ప్రమాణగ్రంధముగా నంగీకరింపబడినది అతని గ్రంథములు వ్రాసిన తక్కిన నవాగంధయు లక్ష్యములై యితర కావ్యములనుండి శ్లోకములను గ్రహించిరి కాని పండితరాయలు తనచే రచించిన శ్లోకములనే లక్ష్యములుగ గ్రహించి అందు సాధారణకవిత్వానైపుణ్యము ప్రకటించెను

జగన్నాథపండితరాయలవారికి నాటికిని కాశీక్షేత్రమున నసాధారణగౌరవము చూపింపబడుచున్నది కాశీలో గంగయొక్కయ పండితరాయ ఘట్టమను పేర నొకఘట్టముగలదు. పండితరాయని గంగాలహరిస్తోత్రమునకు మంత్రతుల్యమగుపవిత్రతగలిగినది కలియుగములో నైమమేంచు ఒదప గంగయొక్కపవిత్రత పోవునని యొకశాస్త్రముగలదు. కాని పండితరాయల గంగాలహరి ఎంతకాలము ప్రచారములో నుండునో యంతకాలము గంగానదియొక్క పవిత్రత యు నిలిచియుండునని కాశీవాసుల విశ్వాసము ప్రతిసంవత్సరము జ్యేష్ఠశుద్ధదశమినాడు కాశీదేశస్థులు గంగాలహరి పఠింపుచు గంగానదియందు పండితరాయ ఘట్టమున స్నానములొనర్తురు. గంగయొక్కయ గూర్చి పండితరాయలు గంగాలహరి చెప్పుచుండగా యొక్కొక్కశ్లోకమునకు గంగపొంగి యొక్కొక్కమెట్టెక్కివచ్చి పండితరాయలను తనలో నైక్యముచేసికొన్నదని ప్రతీతిగలదు. జ్యేష్ఠశుద్ధదశమినాడు పండితరాయలు నిర్యాణమొందిన దినము అదినము పవిత్రమైనదిగ పరిగణింపబడుచున్నది. పండితరాయలు తనసమకాలికులగు నితరపండితులతో స్పర్ధవహించి ... నున్నది కాని ఆతని గ్రంథములు ఆభిప్రాయముగల ... ముగేదరిచేతను ప్రతిపాదింపబడిన యాముక్కరయే శ్రీ జగన్నాథ పండితరాయలు ఆంధ్రుడు. ఆంధ్రదేశమున నామహామహుని వర్ధంత్యుత్సవము జరుపుట యెంతయు సమంజసముగనున్నది.

పిమ్మట పండితరాయలు ... ముఖ్యాధ్యాపకులగారు పండితరాయల భామినీవిలాసకావ్య ప్రాశస్త్యమునుగురించి ముచ్చటించిరి ముంగండనివాసియగు వేగినాటిబ్రాహ్మణుడీతడు. ఈతని భామినీవిలాసమందు సుమారు ౫౦౦ శ్లోకములుగల వు. కాని యిప్పుడు ప్రచారములో నున్న గ్రంథములందు ... చాలాకాలము క్రిందట సంస్కృతపండితులు ... అంచులోకములను సేకరించి ... భామినీవిలాసగ్రంథమును సమగ్రముగ ... నయత్నించుచున్నారు. పండితరాయలాంధ్రుడైయుండగా ఆయన గ్రంథము ఆంధ్రదేశమున మూర్తిగ ప్రచారములేకుంట శోచనీయము.

పండితరాయ రసగంగాధరము పంచానన ... గ్రంథము ... లభించినది పూర్తి అయిన గ్రంథము యెప్పటికైనను లభింపగలదని నా విశ్వాసము. ... సంపాదింపుటవసరమైయున్నది (ఆంధ్రపత్రిక)

పగలరనియు, తిరిగివారుప్రధానిగా రాగోరుచున్నామనియు తెలిపిరి.

రాజగోపాలాచారిగారు శిక్షనుస్వీకరించుచు మేజిస్ట్రేటుగారికి మనోవ్యాకులమును కలుగజేసినందులకు విచారించుచున్నామని చెప్పిరి.

విచారణ ౧౨-౫౫ గంటలకు ముగిసెను.

రాయలసీమలో ఆరోగ్యం ఏర్పాట్లు

రాయలసీమ జిల్లాఆరోగ్యశాఖవారు చేయుచున్నపనిబాగున్నది. గతసంవత్సరము ౧౭౦౦౦ రూ॥ ఖర్చుపెట్టి ప్లేగుటీకాలు తీయుచు నిరోధనిధానమవలంబించిరి ౭౦౦౧ రూపాయీలుఖర్చుచేసి గుడిసెలువేయించి ఇళ్లనుండివెళ్లిపోయినవారికి వసతి ఏర్పాటుచేసిరి. మలేరియానివారణకు ౯౦౦ రూ॥ ఖర్చుచేసిరి ౩౦౦౦ మందికికలరాటీకాలువేసినారు. ౫౩౦౦౦ మందికిపొంగుటీకాలువేసినారు,

౧ లక్షరూపాయీలతో ఒకకొత్త ఆసుపత్రి కట్టుటకు ప్రభుత్వంవారు అంగీకరించినారు ఇం ... ౩౨౦౦౦ రూ॥ తో శిశుక్షేమకేంద్రము ఏర్పాటుచేయుదురు. ఇందు బీదశిశువులకు ఉచితంగా పాలుఇత్తురు. దాయీలకు మంత్రసానులకు శిక్షణనిప్పింతురు. కాన్పులుఅయ్యేయిండ్లకు ఒకస్త్రీవైద్యురాలు ఉచితంగాతిరిగి సహాయపడుటకేర్పాటు చేయుదురు. దీనికంతకును ఏటేట ౫౦౦౦ రూ॥ ఖర్చగును

గోలకొండ పత్రిక

The only Popular Paper That reaches The masses In the Dominions — Best Medium for Advertisement

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume **15** **Hyderabad-Dn.** **Monday 9 December 1940** *Number* **60**

రాష్ట్రేతర ప్రధానన్యాయమూర్తి మాకు వద్దు

హైద్రాబాదు హైకోర్టు వకీలుసంఘము తీర్మానం

నిన్న ౨ బహమన్ నాడు హైద్రాబాదు హైకోర్టువకీలు సంఘమువారు ఏకగ్రీవముగా ఈ రాష్ట్రి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిపదవిపై రాష్ట్రేతరుని నియమించకూడదని ఈ క్రింది విధముగా తీర్మానించిరి.

"హైద్రాబాదు ప్రభుత్వమువారు బ్రిటిషిండియానుండి ఒకరిని హైకోర్టు న్యాయమూర్తి పదవిపై నియమించుచున్నారని ఈ హైకోర్టువకీళ్ళ సంఘమువారు విని చాల ఆందోళన పడుచున్నారు. ఈదక్కన్ రాజ్యంలో హైకోర్టుఏర్పడి అర్ధశతాబ్దమయ్యెను, ఇప్పటి న్యాయాధికారులలోను, వకీళ్ళలోను అర్హులైనట్టి అనుభవశాలులైనట్టి వ్యక్తులు ప్రధానన్యాయమూర్తి పదవికి తగినవారు చాలామందికలరు. అన్నివిధాలా రాష్ట్రీయముల్కీలకే నియామకము నష్టకారిగాయున్నది ఒయటివారు ఇచ్చటి ఆచారములను, న్యాయశాస్త్రములను సరిగా ఎరిగినవారు గానందున కనుక ఈనియామకము అపరిమితమైనఅన్యాయమైయున్నది ప్రభుత్వమువారి యొక్క వ్యక్తభమ ముల్కీలకు అశాభంగముకలిగించి, వారికనష్టముకలిగించునదైయున్నది ప్రభుత్వమువారు ఈఉద్యోగముపై వకీళ్లనుండిగాని న్యాయమూర్తులనుండిగాని తగినవారొకరిని నియమింపగలరని ఈసంఘము ప్రార్థించుచున్నది

గమనిక ఈతీర్మానము సన్నిధివమే తింత్వద్వారా ము-ను-వ- నిజాం ప్రభువుగారికంపబడినది- తీర్మానము ప్రతులు ప్రభుత్వముయొక్క వివిధశాఖలకును పంపబడినవి

ఇంగ్లాండుకు అమెరికాఅప్పు

వాషింగుటను డిసంబరు ౪

బ్రిటిషువారి బంగారము అమెరికాలో దాచుకొన్నారుగనుక అబంగారము హామీమీదను బ్రిటిషువారికవసరమున్న అమెరికా ప్రభుత్వపు బుణపత్రముల హామీమీదను ౨౦౦ కోట్లడాలర్లను ఇంగ్లాండుకు అమెరికా అప్పుయివ్వవచ్చునని మారిసరుఈకిల్సుగారు, ఒక సలహాసూచించినారు

నిన్నటిదినం అమెరికా ప్రభుత్వాధికారులు పెద్దపెద్దబాంకు మండలిలితో మాట్లాడిరి ఇటీవల ఆటువంటిసభలు ముమ్మారుజరిగెను మొందటిసభ జరిగినపిమ్మట ఇంగ్లాండును యుద్ధనావలు సప్లయిచేయబడెను రెండవసభ జరిగినపిమ్మట ఇంగ్లాండుకు యుద్ధనావలు సప్లయిచేయబడెను మూడవసభ జరిగినపిమ్మట బ్రిటిషువారికి సప్లయి చేయ వలెంచిన విమానాలకంఖ్య ౧-౨ రెట్లు హెచ్చింపబడెను

బ్రిటిషుసామ్రాజ్యములోని బంగారుగనులలో రాబోవు ౫ సంవత్సరములవరకుఉత్పత్తియగుబంగారమును హామీతీసికొని ఇంగ్లండుకు ఋణము ౨౦౦ కోట్ల డాలరులను ఆరువుగాయివ్వవచ్చునని ఆనిమారిసరు,ఈకిల్సుగారు సూచించిరి అమెరికాప్రభుత్వము ఖజానాయొక్క...

భారతదేశపు ఫ్రెంచి భాగంలో డీగాల్ ప్రచారము

భారతదేశంలోని ఫ్రెంచి ఇండియాలో ప్రజలసహాకారము సంపాదించుటకై శాబోలు డీగాలుగారినుండి ఒకప్రతినిధివచ్చినాడు ఆయన దారూముగారు, వారు డిసెంబరు౪వ తేదినాటికివచ్చిరి. ౫వతేదినాడు పుదుచ్చేరిలో ఫ్రెంచిఇండియా శాసనసభవారు డీగాల్ గారి పక్షాన్ని బలపరచు తీర్మానము నామోదించినారు

15 బహిమన్ 1350 ఫ.
18 డిసెంబర్ 1940.

ప్రదర్శనములో స్థలమునంపాదించుటకై ఆఖరుదినము. దాని తరువాత దరఖాస్తుచేసినచో ఆలస్యపు ఫీజు తీసుకొనబడును

★

త్వరపడండి

★

ముల్కీ పరిశ్రమల ప్రదర్శన కార్యాలయం
... బిల్డింగ్ నెం: 20,
హైదరాబాదు-దక్కన్
'Publicity Bureau'

పాకిస్థాన్ ప్రతికూలురలో మహమ్మదీయులు

లాహోరులో ఇటీవల జరిగిన "పాకిస్థాన్ ప్రతికూల మహాసభయొక్క అధ్యక్షులు యం యస్ అనీగారు అమహాసభయొక్క కొన్నిలక్షణములు పత్రికలలో ప్రాముఖ్యత మొసగబడలేదనుచు అలక్షణములను "హిందూ" పత్రికయొక్క క్రొత్తఢిల్లీవిలేఖరికి తెలిపినారు వాటిలో ఒకటేమనగా అమహాసభలో చర్చింపబడినవిషయాలతో సానుభూతిని తెలిపెడి సందేశాలలో లాహోరువిషపునుండిఒకటి, కొందరుప్రసిద్ధమహాత్ములనుండి ఒకటి వచ్చియుండెను

తమ అధ్యక్షోపన్యాసంలో అనీగారు కాంగ్రెసుముస్లింలీగులు రాజీపాయిగారు ఇచ్చెదమన్న దానిని నిరాకరించినందుకు విచారము తెలిపెను మైనారిటి, ఇండియా సెక్రెటరీగారి ధర్వును అల్పసంఖ్యాకులను చాలా అన్యాయమైనకోర్కెలనుకోరనట్లు చేయుచున్నారని చెప్పెను

నిషేధాజ్ఞనతిక్రమించినందుకరెస్టు

దాదాభాయి నౌరోజీగారి మనుమరాలు ఖుర్షీద్ బెన్ కన్య సానుసరిహద్దురాష్ట్రమునకొవలకొండబాతులవారలుండుచోటికిపోయి, అక్కడిఎండిపోటుదొంగలచే పట్టుకొనబడియున్నవారలను విడిపించగలచినవని చిన్న మేజిస్ట్రేటుగారికి తెలియజేయగా, ఆమెను డిసెంబరు ౪వ తేది "పంజాబుసరిహద్దు హాటుటకు సంబంధించిన రెగులేసను" క్రిందఅరెస్టుచేసిరి

అమన్ సభ

హైదరాబాదు దక్కన్, బహిమన్ ౪

సత్యాగ్రహము మున్ముగునవి జరుగు పక్షంలో వాటినినిరోధించుటకై చేయవలసినక్రియల అవలంభించు ఆలోచనలు చెప్పుటకై హైదరాబాదు నగరంలో ఒక "అమన్ సభ" అనునానిని ప్రభుత్వమువారు ఏర్పాటు చేసినారట అది ౧ బహమన్ ను డికార్యక్రమం ఆరంభించినదట ఈ అమను సభలో రెవిన్యూ, పోలీసు అధికారులున్నారట అధికారప్రకారంగ మాత్రంఇంతవరకు కాలేదు

భోపాలు నవాబుగారు

హైదరాబాదు(దక్కన్)బహిమన్ ౪

హైద్రాబాదులో వారందినాలుండిన తర్వాత భోపాలు సంస్థానపు నవాబుగారు నాపదు ఢిల్లీ నారు కాని మరలఒకవారములోపలలోనే తిరిగి వచ్చి చాలాకాలమువరకు యిచ్చటనే ఉందురట!

సుభాష్ చంద్రబోసుగారివిడుదల

బోసుగారు నిరాహారదీక్షనువదలుట

కారణమునుగూర్చి బెంగాలుప్రభుత్వప్రకటన

కలకత్తా, డిసెంబరు ౫

కలకత్తా చీఫ్ కోర్టు స్మారక చిహ్నం హాల్వెలు మాన్యుమెంటును నడి వీధిలోనుంచి తీసివేయవలెననియెడు సుభాష్ చంద్రబోసుగారి నాయకత్వమున కలకత్తాలో ఫార్వర్డుబ్లాకువారు సత్యాగ్రహముజరిపిన సమయంలో గత జూలై నెల 3 వతేదిని బోసుగారిని అరెస్టుచేసి యుండిరి నేడుసాయంకాలము ౫ గంటలకు వీరినికలకత్తా ప్రెసిడెన్సీజెయిలులోనుంచి విడుదలచేశారు

జయిలులో బోసుగారు ఆదివారంనుంచి నిరాహారదీక్షను పూనియుండిరి. నేడు జెయిలు ద్వారములుదాటి యీవలకురాగానే జెయిలు సూపరింటెండెంటు బోసుగారికి గ్లాసుతో పానీయమునిచ్చిరి దానినిబోసుగారుత్రాగి నిరాహారదీక్షను వదలిరి

తరువాత బోసుగారిని అంబులెన్సుకారులో జెయిలుడాక్టరువెంటవుండి ఎల్జిన్ రోడ్డులోవున్న బోసుగారియింటికి తీసుకొనివెళ్ళిరి. బోసుగారికి కొంచకాలమునుండి ఆరోగ్యం అస్వస్థగావున్నది

బెంగాలుప్రభుత్వంవారిప్రకటన

బోసుగారివిడుదలనుగురించి బెంగాలుప్రభుత్వంవారీక్రింది సారాంశంతో ప్రకటనచేసిరి "సుభాషచంద్రబోసుగారు కలకత్తాప్రెసిడెన్సీ జయిలులో సెక్యూరిటీఖైదీగావున్నారు. డిసెంబరు ౨౯ వతేదినుంచి నిరాహారదీక్షనుపూనిరి బోసుగారు నిరాహారదీక్షను వదలకపోయినచో వారికిచాలాప్రమాదకరంకలుగునని జెయిలు డాక్టరు ప్రభుత్వమువారికి తెలియజేసిరి. బోసుకు బలవంతముగా ఆహారమెక్కించుట ప్రభుత్వంవారికిష్టములేదు. అందువల్లదేశరక్షణచట్టము ౨౬వ నిబంధనప్రకారం బోసుగారిని జెయిలులోనుంచటానికి చేయబడినవుత్తరువులు ప్రభుత్వంవారికోరపు రద్దుచేసిరి అందువల్ల నేడుమధ్యాహ్నము బోసుగారిని వదిలినారు. అంబులెన్సుకారులో వారిని జయిలుడాక్టరు జయిలుదగ్గరనుంచి వారియింటికితీసుకొనిపోయినారు తిండితినకపోవుటవల్ల బోసుగారికి వికారమున్నూ బలహీనమున్నూ చాలాఅధికమయినది. బోసుగారు వెంటనే ఆహారమునుతీసుకుంటే మళ్లీ ఆరోగ్యము బాగాకలుగును నిరాహారమువల్ల ప్రమాదకరమైనస్థితి ఇంకాకలుగలేదని డాక్టరులు తెలిపినందున దొరతనంవారు బోసుగారినివదిలినారు. ఇటుపైనికూడా బోసుగారు నిరాహారదీక్షను మానకపోయినట్లయితే వారికికలిగేప్రమాదమునకు దొరతనంవారు బాధ్యులుకారు"

Printed and Published by, G Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn Editor S. Prathapa Reddy B. A. B.